అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :11 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 13 - సెప్టెంబర్- 2025


## సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం

నైరుతి రుతుపవనాల తిరోగమనంపై కీలక అప్‌డేట్ ఇచ్చిన వాతవరణ శాఖ



అమరావతి : దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యంగా భావించే నైరుతి రుతుపవనాల తిరోగమనంపై భారత వాతవరణ శాఖ(ఐఎండీ) కీలక అప్డేట్ ఇచ్చింది. రుతుపవనాల తిరోగమనం సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. సాధారణంగా జూన్? 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. మొదట కేరళలోకి ప్రవేశించిన ఈ రుతుపవనాలు జులై 8 నాటికి దేశమంతటా విస్తరించి వర్షాలు అందిస్తాయి. తిరిగి సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య దిశగా తిరోగమనిస్తూ అక్టోబర్ 15 నాటికి పూర్తిగా నిష్క్రమిస్తాయి.

## కోల్ ఇండియా ఉద్యోగులకు
# కేంద్రం శుభవార్త..


- బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం
- స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా ఉద్యోగులందరికీ డ్రెస్ కోడ్
- రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- సెప్టెంబర్ 17 నుంచి కొత్త ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయి



హైదరాబాద్: బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు

## జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు
# తొలిసారి ప్రధాని మోదీ

- మణిపూర్‌లో హింసాత్మక ఘటనల తర్వాత తొలిసారి వెళ్తున్న ప్రధాని
- మోదీ మణిపూర్ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్? అగ్రనేత రాహుల్‌గాంధీ



ఢిల్లి : జాతుల మధ్య ఘర్షణలతో రావణకాష్టంలా మారిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటించనున్నారు. ఘర్షణలు ప్రారంభమై రెండున్నరేళ్లు పూర్తైనా మోదీ అక్కడ పర్యటించకపోవడం తీవ్ర విమర్శలకు తావిచ్చిన వేళ ఆయన అక్కడ పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ పర్యటనపై చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్నా ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయెల్ రేపు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ప్రధాని చురాచంద్‌పూర్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారని తెలిపారు. మిగతా..2లో

## వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'



- సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని కీలక ప్రకటన చేశారు.
- అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేశారు.

హైదరాబాద్: : బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్‌ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల హెచ్‌ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై
# సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

- గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.
- పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.



హైదరాబాద్,: గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. మిగతా..2లో

## సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..



- సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతో పాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు.

# భారత్‌లో లక్షల ఉద్యోగాలు గల్లంతు

- ట్రంప్ అధిక టారిఫ్‌పై శశిథరూర్ తీవ్ర ఆగ్రహం
- ట్రంప్ నిర్ణయంతో సూరత్ వజ్రాల పరిశ్రమలో లక్షకు పైగా ఉద్యోగాలు పోయాయని ఆరోపణ
- ఇది సుంకం కాదు, రష్యా నుంచి చమురు కొంటున్నందుకు విధించిన కక్షపూరిత ఆంక్షలని వ్యాఖ్య
- మనకన్నా ఎక్కువ చమురు కొంటున్న చైనాపై చర్యలు లేవని, ఇది అన్యాయమని వ్యాఖ్య
- ట్రంప్ విచిత్రమైన వ్యక్తి అని, ఆయన విధానాలు అర్థరహితంగా ఉన్నాయని థరూర్ విశ్లేషణ



## భారత సైనికులను కరిగించే ఆయుధాన్ని చైనా ఉపయోగించింది

- భారత సైనికులపై చైనా ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధ ప్రయోగం
- సంచలన వ్యాఖ్యలు చేసిన అమెరికా సెనేటర్ బిల్ హ్యాగెర్టీ
- ఐదేళ్ల క్రితం సరిహద్దు వివాదం సమయంలో ఈ ఘటన
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత తెరపైకి వచ్చిన ఆరోపణలు



ఢిల్లి : భారత్-చైనా సరిహద్దులో ఐదేళ్ల క్రితం చోటుచేసుకున్న ఘర్షణలో చైనా అత్యంత ప్రమాదకరమైన ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధాన్ని ప్రయోగించిందని అమెరికాకు చెందిన రిపబ్లికన్ సెనేటర్ బిల్ హ్యాగెర్టీ సంచలన ఆరోపణలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు విద్యుదయస్కాంత ఆయుధాలను చైనా వినియోగించిందని ఆయన పేర్కొనడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. టెన్నెస్సీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హ్యాగెర్టీ,

## వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్



- ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి
- తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

అమరావతి : భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్‌ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మిగతా..2లో

## 2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని
# ఆవిష్కరించిన చంద్రబాబు

- వే2న్యూస్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై ప్రణాళిక ఆవిష్కరణ
- 2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం
- ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 10 లక్షలు దాటించడమే టార్గెట్
- సూపర్ సిక్స్‌తో సంక్షేమం, ప్రణాళికలతో అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన సీఎం



అమరావతి : రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యమని, ఇందుకోసం ఒక స్పష్టమైన, బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 2034 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని రూ. 57 లక్షల కోట్లకు, ప్రతి వ్యక్తి తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు చేర్చడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'వే2న్యూస్ సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన, 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను ఆవిష్కరించి, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కేవలం విజన్ రూపొందించడంతోనే సరిపెట్టకుండా, దాన్ని ఆచరణలో సాధ్యం చేసే దిశగా పనిచేయాలి. జాతీయ స్థాయిలో 'వికసిత్ భారత్-2047'కు అనుగుణంగా మిగతా..2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు:



- రూ.5 లక్షల కోట్ల భూముల కోసమే ప్రైవేటీకరణ కుట్ర అంటూ షర్మిల ఆరోపణలు
- బీజేపీకి టీడీపీ, జనసేన, వైసీపీల పూర్తి సహకారం ఉందని ఆగ్రహం
- స్టీల్ ప్లాంట్ కోసం ఏపీ ఎంపీలు ఏకమవ్వాలని పిలుపు
- ఉక్కు పరిశ్రమ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టీకరణ

## మొదటి పేజీ తరువాయి

### సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..

హైదరాబాద్: సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లో కూడా పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు.. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతో పాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

### కోల్ ఇండియా ఉద్యోగులకు
### కేంద్రం శుభవార్త.. కిషన్ రెడ్డి కీలక ప్రకటన

ఆయన తెలిపారు. రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### గోదావరి, కృష్ణా పుష్కరాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

### భారత సైనికులను కరిగించే
### ఆయుధాన్ని చైనా ఉపయోగించింది

ఈ ఘటన 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణలకు సంబంధించి ఉండవచ్చని పరోక్షంగా సూచించారు. అయితే, ఆయన గల్వాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. "చైనా, భారత్‌ల మధ్య చాలాకాలంగా వివాదాలు, అపనమ్మకాలు ఉన్నాయి. సరిగ్గా ఐదేళ్ల క్రితం సరిహద్దు వివాదంలో భాగంగా చైనా... భారత సైనికులను కరిగించేందుకు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధాన్ని ఉపయోగించింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ నెలలో టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమైన రెండు వారాలకే హ్యాగెర్టీ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం.

### వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'

కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి లో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ జెండా ఎగురబోతోందని జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని ఆరోపణలు చేశారు. దాంట్లో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని అన్నారు. సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం.. అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తామే సీబీఐ కి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ప్రకటన చేశారు.

సింగరేణిలో మార్పులు తీసుకొస్తున్నాం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్‌ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హెచ్‌ఎంఎస్‌లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు.. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. 'టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు.. నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు. అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది. ముందుకు రాబోతోంది. హెచ్‌ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు. అలాంటి వారికి మేము అండగా ఉంటామని కవిత భరోసా ఇచ్చారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ
### 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు: షర్మిల

అమరావతి : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్' చేపట్టారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ భూములను కైవసం చేసుకునేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ఎంబీ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బీజేపీ నాటకాలు ఆడుతోంది. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు బీజేపీకి వత్తాసు పలుతుకున్నారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు... స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం టీడీపీ ఎంపీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు వాజ్‌పేయి హయంలో ప్రైవేటీకరణ చేయాలని అనుకుంటే అడ్డుపడ్డాను అని ఆయన గొప్పలు చెప్పారు. మరి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆంధ్ర ఎంపీలు ఇచ్చిన మద్దతుతోనే. టీడీపీ, జనసేన బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే... స్వార్థ రాజకీయాల కోసం అందరు కలిసి బీజేపీని మోస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీల మధ్య ఐకమత్యం లేదు. పార్లమెంట్ వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నాం అంటే ఒక్కరు మాట్లాడలేదు. పోలవరం ఎత్తు తగ్గించాం అని చెప్పినా ఐకమత్యం లేదు. ప్రజాస్వామయంగా ఎన్నికైన ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. విశాఖ స్టీల్ భూముల విలువ రూ.4 లేదా 5 లక్షల కోట్లు. 20 వేల ఎకరాల కోసం ప్రధాని మోదీ ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్ చేపట్టారు. అందుకే రా మెటీరియల్ ఇవ్వడం లేదు... క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు... లాజిస్టిక్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది" అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

### వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్

త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు తొలిసారి ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో మొత్తం 7వేల 3 వందల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అనంతరం పీస్‌గ్రౌండ్‌లో మణిపూర్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు. తర్వాత రాజధాని ఇంఫాల్ వెళ్లి అక్కడ 12 వందల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మైతేయ్-కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో చురాచంద్‌పూర్ తీవ్రంగా నష్టపోయింది. 260 మందికి పైగా ఇక్కడ బలయ్యారు. వేలమంది నిరాశ్రయులయ్యారు. సెప్టెంబర్ 13-15 మధ్య మోదీ మిజోరాం, మణిపూర్, అసోం, పశ్చిమ బంగాల్, బిహార్‌లలో పర్యటిస్తారు.

#### మోదీ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్?

ఇదిలా ఉండగా మోదీ మణిపూర్ పర్యటనను కాంగ్రెస్ స్వాగతించింది. ఇప్పటికైనా మోదీ పర్యటించడం సంతోషించదగ్గ విషయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గుజరాత్?లోని? జునాగఢ్? పర్యటన సందర్భంగా రాహుల్? ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు మోదీ టూర్?ను మెచ్చుకుంటూనే, మరోవైపు ఓటు చోరీ విషయంలో విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రధాన సమస్య ఓటు చోరీ అని, హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.



#### ఇది ప్రజలను అవమానించడమే!

మరోపక్క మోదీ పర్యటనను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ మణిపూర్?లో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటిస్తున్నారని , అంత తొందరపాటు ప్రయాణం ద్వారా ఆయన ఏమి సాధించాలని ఆశిస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఈ పర్యటన 29 నెలలుగా తన కోసం ఎదురుచూసిన మణిపూర్? ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. మోదీ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. చురాచంద్‌పూర్ జిల్లాలో ఎయిర్?గన్‌లను నిషేధించింది. ప్రధాన ప్రాంతాలైన ఇంఫాల్?లోని దాదాపు 237 ఎకరాల కాంగ్లా కోట, చురాచంద్?పుర్?లోని పీస్? గ్రౌండ్? చుట్టూ రాష్ట్ర, కేంద్ర దళాలను పెద్ద సంఖ్యలో మోహరించింది. అధికారులు పలు చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

#### మోదీ పర్యటన రాష్ట్ర ప్రజల అదృష్టం

మణిపూర్?కు చెందిన రాజ్యసభ ఎంపీ లీషెంబా సనాజావోబా మోదీ మణిపూర్?లో పర్యటించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ఇలాంటి సమయంలో ఏ ప్రధాని కూడా రాష్ట్రాన్ని సందర్శించి ప్రజల మాట వినలేదన్నారు. మరోపక్క మోదీ పర్యటనను కుకీ- జో తెగ?లు స్వాగతించాయి. ఇదొక అరుదైన ఘట్టంగా అభివర్ణించాయి.

## 2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి




రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సిద్ధం చేశాం. ఈ లక్ష్యాలను సాధించడం అసాధ్యమేమీ కాదు. కచ్చితమైన ఆలోచన, బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే" అని అన్నారు. రాష్ట్రంలోని భాగస్వాములందరినీ కలుపుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాలను ఆయన ప్రజల ముందుంచారు. "ఈ ఏడాది, గత ఏడాది రెండంకెల వృద్ధి సాధించగలిగాం. ఇదే స్ఫూర్తితో 2028-29 నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీని రూ. 29.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేరుస్తాం. ఆ తర్వాత, 2034 నాటికి జీఎస్‌డీపీని రూ. 57.21 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. ఈ మెగా డ్రీమ్‌ను నిజం చేసే బాధ్యతను ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "ఒకప్పుడు భారతీయులకు ప్రపంచంలో సరైన గుర్తింపు లేని సమయంలో, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా చేపట్టిన సంస్కరణలతో దేశ ప్రగతి పరుగులు పెట్టింది. 2038 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 స్థానానికి చేరుకుంటుంది. ఇందులో తెలుగువారి పాత్ర కీలకంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. తాను గతంలో అమలు చేసిన విజన్ 2020 సాకారమైన తర్వాత కూడా ఇంకా కొందరు అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామని చంద్రబాబు స్పష్టం చేశారు. "భారత్ లాంటి దేశంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, సంపద సృష్టి ద్వారా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయిస్తాం. నేను కేవలం రాజకీయాల గురించే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి చెందేది కాదు, విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టించి, దాన్ని పేదలకు పంచుతున్నాం" అని వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవుతారని, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతుందని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## భారత్‌లో లక్షల ఉద్యోగాలు గల్లంతు

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అసాధారణ నిర్ణయాలు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న కారణంతో భారత వస్తువులపై 50 శాతం సుంకాలు విధించాలన్న ట్రంప్ నిర్ణయం దిగ్భ్రాంతికరమని అన్నారు. ఈ చర్య వల్ల ఇప్పటికే సూరత్‌లోని వజ్రాలు, ఆభరణాల పరిశ్రమతో పాటు సముద్ర ఉత్పత్తులు, తయారీ రంగాల్లో లక్షకు పైగా ఉద్యోగాలు పోయాయని ఆయన ఆరోపించారు. సముద్రపు ఆహారం, తయారీ రంగంలోనూ ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. టారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని వాపోయారు. సింగపూర్‌లో జరిగిన ఒక రియల్ ఎస్టేట్ సదస్సులో భారత్-అమెరికా సంబంధాలపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, "ట్రంప్ చాలా చిత్రమైన వ్యక్తి. అమెరికా అధ్యక్షుడికి ఆ దేశ వ్యవస్థ అపరిమితమైన స్వేచ్ఛను ఇస్తుంది. ఆయన నిర్ణయాల వల్ల భారత ఎగుమతిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు" అని ఆయన తెలిపారు. ట్రంప్ కంటే ముందు 44 లేదా 45 మంది అధ్యక్షులుగా



పనిచేసినప్పటికీ వైట్ హౌస్ నుంచి ఈ రకమైన ప్రవర్తన ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. సంప్రదాయ దౌత్య ప్రమాణాలను ట్రంప్ గౌరవించడం లేదని విమర్శించారు. భారత్‌పై విధించిన 50 శాతం సుంకంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అదనంగా 25 శాతం పెనాల్టీ కూడా ఉందని శశిథరూర్ వివరించారు. "ఇది పన్ను కాదు, ఇది కచ్చితంగా మనపై విధించిన ఆంక్షలు. ఇది పూర్తిగా అన్యాయం. ఎందుకంటే మనకంటే చైనానే రష్యా నుంచి ఎక్కువ చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటోంది. కానీ వారిపై ఇలాంటి చర్యలు లేవు. రష్యా నుంచి చమురు కొనే అన్ని దేశాలపై ఒకే రకమైన విధానం అమలు చేయాలి కదా?" అని ఆయన ప్రశ్నించారు. ట్రంప్ వైఖరిని ఎండగడుతూ, "తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలని ఒక ప్రపంచ నేత బహిరంగంగా చెప్పడం మీరెప్పుడైనా విన్నారా? చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు" అని శశిథరూర్ అన్నారు. భారత్, రష్యా దేశాలవి డెడ్ ఎకానమీలు అని చెప్పడం ఎప్పుడైనా విన్నారా? ఒక దేశాధ్యక్షుడి నుంచి వినిపించకూడని భాష ఇది అని ఆయన అన్నారు. అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించడం మనకు చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ చర్చలు జరుగుతున్నాయని, వాటిపై ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో భారత్ కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా తన దౌత్య, ఆర్థిక సంబంధాలను ఇతర దేశాలతో విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సమావేశానికి వెళ్లడం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనుండటం వంటి పరిణామాలు ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఆంక్షల విధానం వింతగా, సమర్థించుకోలేని విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం

మొదటి పేజీ తరువాయి

కానీ ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సెప్టెంబర్ 15 నుంచే తిరోగమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. వాయువ్య దిశగా రాజస్థాన్ నుంచి తిరుగుముఖం పడతాయని పేర్కొంది. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా దేశంలోకి ప్రవేశించాయి. ఈ సంవత్సరం రుతుపవనాలు మే 24న కేరళలో ప్రవేశించాయి. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. 2009లో రుతుపవనాలు మే 23న ప్రవేశించాయి. జులై 8 సాధారణ తేదీకి తొమ్మిది రోజుల ముందే దేశ వ్యాప్తంగా విస్తరించాయి ఈసారి నైరుతి రుతుపవన కాలంలో దేశంలో 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 772.5 మి.మీ. కంటే ఎనిమిది శాతం ఎక్కువ. జూన్ నుంచి సెప్టెంబర్ కాలంలో 87 సెంటీమీటర్ల, దీర్ఘకాల సగటు వర్షపాతం కంటే 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. 50 సంవత్సరాల సగటు వర్షపాతం 96 నుంచి 104 శాతం మధ్య నమోదైతే దానిని 'సాధారణం'గా పరిగణిస్తారు. ఇప్పటికే మన దేశంలో సాగుభూమిలో



52శాతం వర్షంపైనే ఆధాపడి రైతులు పంటలు పండిస్తారు. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో ఈ నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ముఖ్యమైన జలాశయాలను తిరిగి నింపడానికి ఈ రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో కీలకంగా ఉంది. ఇదిలా ఉండగా, రానున్న నాలుగు పాటు తూర్పు, మధ్య భారత్?లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గురువారం ఐఎండీ అంచనా వేసింది. సెప్టెంబర్ 16 వరకు బంగాల్, సిక్కిం, ఒడిశా, అరుణాచల్? ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. సెప్టెంబర్ 14 వరకు ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కరుస్తాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. కర్ణాటక, తీర ఆంధ్రప్రదేశ్, యానం, తెలంగాణ, కేరళ, మహే ప్రాంతాల్లో రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో తీర ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమ ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

## మెట్రో కనెక్టివిటీలో భారత్ అమెరికాను అధిగమిస్తుంది

**దేశంలో మెట్రో కనెక్టివిటీ గురించి కేంద్ర మంత్రి ఖట్టర్ కీలక వ్యాఖ్యలు- త్వరలో అమెరికాను అధిగమిస్తామని ధీమా**

మెట్రో రైలు కనెక్టివిటీలో భారత్ త్వరలో అమెరికాను అధిగమించి రెండో అతిపెద్ద దేశంగా అవతరిస్తుందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. మెట్రో రైలు నెట్ వర్క్ పొడవులో చైనా, అమెరికా తర్వాత భారత్ ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. కేరళలోని కొచ్చిలో కేరళ స్థానిక స్వపరిపాలన శాఖ (ఎల్ఎస్?జీడీ) నిర్వహించిన అర్బన్ కాన్?క్లేవ్?లో ఖట్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

#### అమెరికాను దాటేయనున్న భారత్ : కేంద్రమంత్రి ఖట్టర్

ప్రస్తుతం 1,065 కి.మీల విస్తీర్ణంలో 24 నగరాల్లో మెట్రో సేవలు పనిచేస్తున్నాయని మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు. త్వరలో 1,400 కి.మీల మెట్రో నెట్ వర్క్ ఉన్న అమెరికాను భారత్ అధిగమిస్తుందని అభిప్రాయపడ్డారు. నిర్మాణంలో 955 కి.మీల మెట్రో ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. మరో ఐదు ప్రాజెక్టులు పైప్ లైన్ దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. 1960లలో 20 శాతంగా ఉన్న భారతదేశ పట్టణీకరణ రేటు, 2027 నాటికి 30 శాతానికి పెరుగుతుందని తెలిపారు. 2047 నాటికి భారత్ వందో స్వాతంత్ర దినోత్సవ వేడుకల జరుపుకునేనాటికి పట్టణీకరణ 50 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు.

#### స్వచ్ఛ భారత్ మిషన్ పై ప్రశంసలు




పట్టణాభివృద్ధిలో ఈ-మొబిలిటీ ఒక కీలకమైన అంశంగా ఉందని ఖట్టర్ అభిప్రాయపడ్డారు. 10,000 కొత్త బస్సులను ఆర్డర్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టణీకరణ డ్రైవ్ కింద రోడ్డు అభివృద్ధిని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్?ను కూడా ప్రశంసించారు. 'స్వచ్ఛ భారత్' మిషన్?లో అన్ని చిన్న, పెద్ద నగరాలు పరిశుభ్రత కోసం క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. "స్వచ్ఛ భారత్ మిషన్?లో భాగంగా కొన్ని నగరాలు పరిశుభ్రతలో తరచుగా అగ్రస్థానంలో ఉంటాయి. కాబట్టి మేము 'సూపర్ స్వచ్ఛ లీగ్'ను ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నాం. స్థిరంగా అగ్రస్థానంలో ఉన్న నగరాలను అందులో చేర్చుతాం. అయితే క్రమం తప్పకుండా తక్కువ ర్యాంక్?లో ఉన్న నగరాల కోసం ప్రత్యేక లీగ్ ఏర్పాటు చేస్తాం. పౌర సంస్థలు పట్టణ ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆదాయంపై మాత్రమే ఆధారపడకూడదు. వాటి ఆస్తులు, పన్ను ఆదాయం నుంచి వనరులను కూడా సమీకరించుకోవాలి." అని ఖట్టర్ వ్యాఖ్యానించారు.

#### 'పీఎంఏవై అమలు కోసం కేంద్రంతో కేరళ సర్కార్ ఒప్పందం చేసుకోవాలి'

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) అమలు కోసం కేంద్రం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కేరళ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పీఎంఏవై రెండో దశ కింద కేంద్రం 3 కోట్ల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. ప్రజలకు సేవలను అందించడానికి పౌర సంస్థలు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలకు కేరళ అర్బన్ కాన్?క్లేవ్?ను ఒక నమూనాగా అభివర్ణించారు. కేరళ వేగవంతమైన పట్టణీకరణను చూస్తోందన్నారు. "కేరళ మంత్రులు నాతో వేగవంతమైన రవాణా వ్యవస్థ గురించి మాట్లాడారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సమర్పించమని నేను వారితో చెప్పాను. వారు అందించిన డీపీఆర్ పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. స్థానిక, రాష్ట్ర, కేంద్ర పథకాల మధ్య తేడాను మనం గుర్తించకూడదు. అన్ని ప్రభుత్వాలు పట్టణ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి." అని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వ్యాఖ్యానించారు.

# అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి.

కొత్త రోడ్లు వేయాలి.

సిపిఎం







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పట్టణంలో ఉన్న96 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు సూర్యాపేట పట్టణంలోని96 డబల్ బెడ్ రూమ్ ఇల్లు మిగిలి ఉన్నాయని వాటిని అరలే నా పేదలందరికీ పంపిణీ చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లన్నీ సైతం వదలకుండా ఇస్తానుసారం రోడ్లను పగలగొట్టి పైపులు వేసిన గుప్తాదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని అన్నారు. తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లను పునర్నిర్మాణం చేయాలన్నారు. 9వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జాంగిర్, మామిడి సుందరయ్య, షేక్ సైదులు, పిట్టల రాణి, మల్లయ్య, జానకి రాములు, వట్టె ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ నేత

మొదటి కానుకగా ఆడపిల్ల పెళ్లికి 101100 అందించిన ఆయుబ్ అన్సారి

గ్రామస్తులకు అన్ని విధాలుగా అండగా నిలబడతా

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ అన్సారి







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామం రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కరీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయూబ్ అన్సారి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఆయన సొంత డబ్బులతో గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొదటి కానుకగా గ్రామంలోని కావలి రాజు కూతురు వివాహానికి శుక్రవారం 101100 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మగ పిల్లవాని పెండ్లికి 51100 రూపాయలను, దీనితోపాటు ఉచితంగా కళ్యాణ మండపాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైనా చనిపోయినట్లయితే వారి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని నిరుపేదలందరూ వృధాగా ఖర్చులు చేసుకుని అప్పుల పాలు కాకూడదనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయానికి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జిల్లాలోని శాసనసభ్యులు అభినందనలు తెలిపారని ఆయన అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలి

ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బి ఆర్ ఎస్ భవన్ (బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం) లో నిర్వహించిన వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, సభ్యుల సమావేశంలో వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, జనరల్ సెక్రెటరీ శివకుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, నాయకులు మల్లికార్జున్, మండలంలోని గ్రామాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పెద్ద శంకరంపేట ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** ప్రజలకు ఆరోగ్యసేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ పెద్ద శంకరంపేటలో శిథిలావస్థలో ఉండటం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రి భవనం పైకప్పు ఊడిపడుతూ, గోడలు పగుళ్లు పట్టి వర్షాకాలంలో నీరు చొరబడి రోగులు, సిబ్బంది ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. హాస్పిటల్‌లో ప్రస్తుతం డాక్టర్ లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడంలేదు. ఒకే ఒక్కరైనా ఫార్మసిస్ట్ ప్రియకుమారి, భవనం చాలా ప్రమాదకరంగా మారింది, మరమ్మతులు అత్యవసరమని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆమె కోరారు. ఎప్పటికప్పుడు పైకప్పు నుండి సిమెంట్ ముక్కలు రాలిపడుతుండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. పెద్ద శంకరంపేట ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ మరమ్మతులు తక్షణమే చేపట్టాలి అని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

చదువుకునే సమయంలో ఎలాంటి చెడు

ఆలోచనలకు తావియ్యకూడదు






**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ గర్ల్స్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్,ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు సీసీ కెమెరాలు ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి నూతన చట్టాల గురించి గజ్వేల్ ఏసిపి యం.నర్సింలు, గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి నర్సింలు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి ఇవిటీజింగ్ గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాలు సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి సైబర్ క్రైమ్స్ సైబర్ సెక్యూరిటీ మైనర్ డ్రైవింగ్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజ రుక్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్ మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి సైబర్ ఆన్లైన్ మోసాలు ఆన్లైన్ లోన్ న్యూడ్ కాల్స్ గురించి సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి మానవ అక్రమ రవాణా ఫోక్సో చట్టాల గురించి మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి,అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల,కానిస్టేబుళ్లు రామచంద్రారెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను డిస్పోస్ చేయని ఆసుపత్రులపై చర్యలు









అధికారులను ఆదేశించిన కలెక్టర్

పడకల్ శివారులో మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ పరిశీలన

సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆసుపత్రుల వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా సరైన విధానంలో డిస్పోస్ చేయని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామ శివారులో శ్రీ మెడికేర్ సర్వీసెస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ వేస్టేజీని నిర్వీర్యం చేసే ప్లాంట్ ను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రతి రోజు ఎన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరిస్తున్నారు, వాటిని ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో 900 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కొనసాగుతుండగా, సగానికి పైగా ఆసుపత్రుల నుండి వ్యర్థాలను సేకరించడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రుల వ్యర్థాలను హాస్పిటల్స్ నుండి ఏజెన్సీ వారు ప్రతిరోజూ సేకరిస్తూ ఈ ప్లాంట్ లో నిర్వీర్యం చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. మెడికల్ వేస్టేజీని పక్కాగా సేకరించని కారణంగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన అనేక మంది వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరంగా పరిణమిస్తుందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీకి వ్యర్థాలు అందించని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ మెడికల్ వేస్టేజీ విషయంలో నిబంధనలు అమలు చేయకపోతే అలాంటి ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అదేవిధంగా ఒప్పంద సేవలు కలిగి ఉన్న జిల్లాలోని అన్ని ఆసుపత్రుల నుండి వ్యర్థాలను కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతిరోజు సేకరించేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఒకవేళ వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యర్థాలను నిర్వీర్యం చేసే పనులలో పాల్గొంటున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వారు అనారోగ్యాల బారిన పడకుండా తగిన టీకాలు ఇప్పించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఏజెన్సీ పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరపాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ.ఈ మానసను ఆదేశించారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ తనిఖీ చేసిన కలెక్టర్ కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేజ్-1 లో గల సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ (సి.డీ.ఎస్)ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సి.డీ.ఎస్ లో రికార్డులలో పొందుపరచిన దానికి అనుగుణంగానే ఔషధ నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఔషధాలను ఎక్కడి నుండి సమకూరుస్తారు, సి.డీ.ఎస్ ద్వారా వివిధ పీ.హెచ్.సిలకు వాటిని ఎలా చేరవేస్తారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండెంట్ వచ్చిన వెంటనే తాత్సారం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఔషధాలు పంపించాలని, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ గంగాధర్ ను ఆదేశించారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి





జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాంపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి,తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ,మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ, టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# సాగు పెరిగింది యూరియా తగ్గింది



బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

దాచరం కనకయ్య

**అక్షర విజేత గజ్వేల్ :** యూరియా కొరత రైతుల వెత జగదేవపూర్ మండలంలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. పనులు వదులకొని సొసైటీ గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్నారు. బస్తా యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నది. సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తూ నిరాశతో వెనుదిరుగుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచరం కనకయ్య అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. యూరియా సరఫరా తక్కువగా ఉండడం అనూహ్యంగా గత ఏడాదికన్నా పంటల సాగు పెరగడంతో ఈ సమస్యలు నెలకొన్నాయి. యూరియా వాడితే తప్పా దిగుబడి ఆశించిన స్థాయిలో రాదనేది రైతుల బావన. దీంతో ఎప్పటిలాగే యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రనక పగలనక ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తిండి తిప్పలు మని పొద్దంతా లైన్లలో ఉన్నా ఒక్కొక్క సారి ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. దీంతో సహనం కోల్పోయిన రైతులు ఆందోళనలకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కొట్లాడుకునే పరిస్థితి ఏర్పడిందని రైతు రాజ్యం ఇదేనా సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలకు సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సులో మహిళలు సీట్లు దొరక్క కొట్టుకుంటున్న సందర్భాలు చూశానని, ప్రస్తుతం యూరియ దొరక్క మార్కెట్ యార్డులోనే మహిళలు శిగజుట్లు పట్టుకోవ డానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండి పడ్డారు. పంటకు సకాలంలో యూరియా అందక ఎదుగుదల ఆగిపోతుందని, యూరియా అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. ఒక యూరియా బస్తా కోసం రోజుల తరబడి పడిగాపులు,రాత్రి పూట జాగారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులు ఇటు యూరియా కోసం ఆటు పంట కోసం పడరాని ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే కరువులు చిరునామా అని రైతులకు యూరియా అందించాలని, పంట నష్టం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఎంపీ రఘునందన్ రావు చిన్న చూపు రైతుల పట్ల ఎంపీ రఘునందన్ రావు చిన్న చూపు చూస్తున్నారని దాచారం కనకయ్య అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే కాగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం జగదేవపూర్ మండలం లోని దౌలపూర్ గ్రామానికి వెళ్లి పరామర్శించి వస్తున్న క్రమంలో యూరియా కోసం రైతులు అల్లాడుతుంటే రైతులను చూసి చూడనట్టు పట్టించుకోకుండా వెళ్లిన ఎంపీ రఘునందన్ రావు అని అన్నారు. రైతులు అంటే మీకు ఎందుకు అంత చిన్న చూపు అని మండి పడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

మరింత పారదర్శకంగా అమలు

ఒక్క కాల్‌తో... ఫిర్యాదు

కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత, మెదక్ :** ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాల జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబంధించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని, వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని.. వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు . అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మాణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల ను నెరవేర్చుకునే క్రమం లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# నాణ్యత లేని పెట్రోల్ తో వినియోగదారుల ఇక్కట్లు



పెట్రోల్ లో నీళ్లు వల్ల వాహనాలు చెడిపోతున్నాయని బంకు వద్ద బాధితుల ఆందోళన.

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు.

ఇవి నీళ్లు కావు ఇతనాల్ అంటున్న బంకు యాజమాన్యం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శేరిగూడ హిందుస్థాన్ పెట్రోలియం బంకులో పెట్రోల్ లో నీళ్లు వచ్చాయని, పంపు వద్ద బాధితులు ఆందోళన చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధి శేరిగూడ సమీపంలో ఉన్న పవన్ పెట్రోల్ బంక్ లో గురువారం రాత్రి 7 గంటల సమీపంలో బ్రీజా కారు (టి.ఎస్ 07ఎహ్ క్యూ 8010) లో జాల మహేష్ తండ్రి రాములు యాచారం మండలం మేడిపల్లి వాసి 5,300/- రూపాయలతో ఫుల్ ట్యాంక్ పెట్రోల్ కొట్టించాడు. కొట్టించిన వెంటనే కారు స్టార్ట్ చేయగా పెట్రోల్ బంకు సమీపం దాట గానే కారు స్టార్ట్ కాకపోవటంతో అనుమానంతో బంకు వద్దకు వచ్చి శుక్రవారం ఉదయం మెకానిక్ కి కారు చూపించగా కారు పెట్రోల్ ట్యాంక్ లో నీరు చేరటంతో కారు ఇంజన్ చెడిపోయింది అని మెకానిక్ తెలిపారు. శేరిగూడ పెట్రోల్ పంపు సిబ్బందితో బాధితుల వాగ్వాదంకు దిగగా అందరి సమక్షంలో వాటర్ బాటిల్ లో పెట్రోల్ కొట్టించి నీరుని బాధితులు చూపించారు. గతంలో అనేకసార్లు ఈ పెట్రోల్ పంపుపై ఆరోపణలు వచ్చాయి. కేంద్ర పెట్రోలియం శాఖ, జిల్లా కలెక్టర్ కు, డీఎస్ఓ కు గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంకు యజమాన్యం మాత్రం తమ తప్పు ఏదీ లేదని హిందుస్థాన్ పెట్రోలియం వారు ఎలా పంపితే అలా పోస్తున్నామని సమాధానం ఇచ్చారు. సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ 20 (ఈతనల్ 20) పెట్రోల్ లో 20శాతం వరకు ఉండవచ్చునని అన్నారు. కానీ ఈ పెట్రోల్ బంకులో మాత్రం 50 శాతానికి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎక్కడా లేనివిధంగా ఈ బంకులోనే ఇలా ఎందుకు జరుగుతుందో అధికారులు పరిశీలించాలని తెలిపారు.

## తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు - నివాళులర్పించిన బెల్లంపల్లి పట్టణ సమితి



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణం మహమ్మద్ ఖాసిం బస్తీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవలను పురస్కరించుకుంటూ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ అధ్యక్షతన సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ అరుణపతాక ఆవిష్కరణ గావించినారు వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు వేల సంఖ్యలో అమరులైనారు దేశంలోని ప్రజల పక్షాన కార్మిక మహిళ వర్గాల శ్రేయస్సుకై సిపిఐ పార్టీ ఎంతగానో పనిచేస్తుందని వారు అన్నారు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రోజుల నుండి నేటి వరకు తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకై పోరాటం సాగించిన ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ నాటి నైజాం నిరంకుశ ప్రభుత్వం ప్రజలను అణిచివేసి ప్రజల భూములను లాక్కొని తిరిగి ప్రజలనే వెట్టి చాకిరి చేపిస్తూ ప్రజలపై నిర్బంధాలు విధిస్తూ ప్రజలను అనుచిత ధోరణితో నైజాం నవాబు పాలన కొనసాగించాడు జమీందారులు జాగిర్దారులు దేశ్ముక్లు అత్యంత క్రూరమైన చర్యలకు పాల్పడి రైతాంగ పోరాటాన్ని అణిచివేయటంలో నైజాం నవాబు ఎంతోమంది సిపిఐ పార్టీ కార్యకర్తలను అమరులను హత్య చేసినాడు ఆ సమయంలో రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మొహియుద్దీన్ చాకలి ఐలమ్మ ఇలా అనేకమంది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ముఖ్య భూమిక పోషించినారు అని వారన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, టౌన్ పార్టీ అసిస్టెంట్ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, గుండా చంద్ర మాణిక్యం బికేఎంయూ జిల్లా కార్యదర్శి, బొల్లం సోనీ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు అధ్యక్షులు, అక్కపెల్లి బాపు బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు, రత్నం రాజం జిల్లా సమితి సభ్యులు, బెల్లంపల్లి టౌన్ కౌన్సిల్ సభ్యులు బూర్ల సమ్మయ్య, గుండా ప్రశాంత్, నాయకులు గుండా శంకర్, ప్రదీప్,ఎర్నీ కమల, సౌజన్య, సంధ్య, అశ్విని, తదితరులు పాల్గొన్నారు

# విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్ లో అత్యాధునిక రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ సేవలు

వివరాలు వెల్లడించిన సెంటర్ ఎండి రాస విజయ్






**అక్షర విజేత,నిజామాబాద్, ప్రతినిధి :** ఫ్యూజీ ఫిలిం సహకారంతో నిజామాబాద్ నగరంలోని విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్లో అత్యాధునిక పరికరాలతో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ సేవలు అందుబాటులోకి వచ్చాయని సెంటర్ ఎండి రాస విజయ్ వెల్లడించారు. క్యాన్సర్ నిర్ధారణ సేవలకు సంబంధించి కార్యక్రమాన్ని శుక్రవారం జ్యోతి ప్రజ్వాల్న చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తర్వాత నిజామాబాద్ లోనే తొలిసారిగా నిర్ధారణ సేవలు ప్రారంభించినట్లు విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, పెరిడాంటిస్ట్ డాక్టర్ రాస విజయ్ తెలిపారు. ఈ మేరకు విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్లో డాక్టర్ రాస విజయ్ రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ సెంటర్ సేవలను విలేకరుల సమావేశంలో వివరించారు. హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ అయిన ఫ్యుజి ఫిల్మ్ ఇండియా సంస్థ నగరంలోని విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్లో తమ అత్యాధునిక అమ్యులెట్ ఇన్నోవాలిటీ ఫుల్ ఫిల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫి ( ఎఫ్ఎఫ్డిఎం ) వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న బాధితులు హైదరాబాద్ కు వెళ్లకుండా అతి తక్కువ ధరలలో నాణ్యమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చని అన్నారు. నిర్ధారణ పరీక్షల్లో దట్టమైన రొమ్ము కణజాలాల్లో కూడా చాలా త్వరగా అత్యంత స్పష్టంగా చిత్రాలను తీస్తుందన్నారు. దీంతో మహిళల ఆరోగ్యపరీక్షలను బలోపేతం చేయడంలో మరో ముందడుగు వేశామన్నారు. మేము చేపట్టిన త్వరగా గుర్తించండి త్వరగా పోరాడండి అనే సిఎస్ఆర్ ప్రచారానికి కూడా మహిళల రొమ్ము క్యాన్సర్ పరీక్షల విషయంలో మద్దతిస్తుందన్నారు. మహిళల ఆరోగ్యం త్వరగా గుర్తించడం అనే విషయానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సేవలను నిజామాబాద్ జిల్లా తో పాటు, ఇతర జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. క్యాన్సర్ నిర్ధారణతో పాటు ఇతరాత్రా రోగాలకు సంబంధించి పరీక్షలు అతి తక్కువ ధరకే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యుజీ ఫిల్మ్ ఇండియా అడ్వైజర్ షున్ సుకే హొండా, డాక్టర్ వివేకానంద, గైనకాలజిస్ట్ అరుణ, డాక్టర్ ముకుంద్, ఆస్పత్రి సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతలో నిర్లక్ష్యవైఖరి తగదు




(సి.హెచ్.ప్రతాప్)



**అక్షరవిజేత :** భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక రోడ్డు ప్రమాద మరణాలు నమోదుచేసే దేశంగా నిలిచింది. ఇది మనందరికీ ఆందోళన కలిగించే వాస్తవం. ప్రతి గంటకు ఇరవై మందికిపైగా ప్రాణాలు రోడ్లపై తీయబడుతున్నాయి. 2023లో జరిగిన నాలుగు లక్షల ఎనభై వేలకుపైగా ప్రమాదాల్లో లక్ష ఎనభై వేలమంది మృతిచెందడం దేశానికి తీవ్రమైన మానవ వనరుల నష్టం. రోజుకి దాదాపు ఐదు వందల ప్రాణాలు రోడ్లపై కోల్పోవడం ఏ సమాజానికీ తట్టుకోలేని దెబ్బ. మరింత విషాదకరం ఏమిటంటే, మృతుల్లో అధికంగా 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతే. వీరే కుటుంబాల ఆధారం, సమాజ నిర్మాణానికి బలమైన స్తంభాలు. ప్రపంచంలో రెండవ అతిపెద్ద రహదారి నెట్‌వర్క్ కలిగిన దేశం మనదే అయినప్పటికీ, రోడ్డు భద్రతలో మాత్రం మన స్థితి అత్యంత దారుణంగా ఉంది. జాతీయ రహదారులు మొత్తం పొడవులో కేవలం 2% మాత్రమే ఉన్నా, వాటిపై జరిగే ప్రమాద మరణాలు 30%కుపైగా ఉన్నాయి. అధిక వాహన రద్దీ, వేగం, రూపకల్పన లోపాలు, భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం దీనికి కారణం. ప్రభుత్వం 2030 నాటికి మరణాలను సగానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే అది సులభం కాదు. రోడ్డు ప్రమాదాలకు కారణాలు అనేకం. నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగం, మద్యం మత్తులో వాహనం నడపడం, సరిగా రూపకల్పన కాని రహదారులు, ట్రాఫిక్ చట్టాల అమలులో బలహీనత, ప్రమాదం జరిగిన వెంటనే వైద్యసేవలు అందకపోవడం, ప్రజల్లో అవగాహన లోపంఇవన్నీ కలిపి ప్రాణనష్టం పెంచుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో చూస్తే, ప్రపంచ వాహనాల సంఖ్యలో భారత్ వాటా కేవలం 1% మాత్రమే. కానీ రోడ్డు మరణాల్లో 11% మన దేశంలోనే జరగడం మన పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో స్పష్టంగా చెబుతోంది. ఈ సమస్య కేవలం రోడ్ల రూపకల్పనలో లేదా వాహనాల పెరుగుదలలోనే కాదు, వ్యవస్థలోని చెల్లాచెదురైన బాధ్యతలలో కూడా ఉంది. రోడ్డు భద్రతా బాధ్యతలు రవాణా శాఖ, పోలీసులు, స్థానిక సంస్థలు, ఆరోగ్య విభాగం లాంటి అనేక చోట్ల విభజింపబడి ఉండటంతో సరైన సమన్వయం జరగడం లేదు. కాబట్టి ఒక జాతీయ రహదారి భద్రతా సంస్థ అవసరం. ఇది అన్ని విభాగాలను సమన్వయం చేసి, స్పష్టమైన బాధ్యతలను ఖరారు చేస్తేనే మార్పు సాధ్యం. ప్రస్తుత చట్టాలు కూడా కాలానికి తగ్గట్టుగా లేవు. కాబట్టి, వాటిని పునఃసమీక్షించి కఠినంగా అమలు చేయాలి. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే డ్రైవర్లకు మాత్రమే కాదు, రోడ్డు రూపకల్పనలో నిర్లక్ష్యం చూపిన ఇంజనీర్లు, అధికారులు కూడా బాధ్యత వహించేలా చట్టాలు ఉండాలి. ఒకే సమయంలో పోలీసులు సక్రమంగా శిక్షణ పొందడం, ప్రజలకు అవగాహన కల్పించడం, చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలను విద్యలో భాగం చేయడం కూడా అత్యవసరం. సాంకేతిక పరిజ్ఞానం ఈ సమస్యను తగ్గించగలదు. కృత్రిమ మేధస్సు ఆధారిత ట్రాఫిక్ పర్యవేక్షణ వ్యవస్థలు రియల్ టైమ్‌లో ఉల్లంఘనలను గుర్తించి ఆటోమేటిక్ జరిమానాలు విధించగలవు. ఇది క్రమశిక్షణ పెంచడంలో సహాయపడుతుంది. చివరగా, రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటిస్తే, పోలీసులు నిబంధనలను కఠినంగా అమలు చేస్తే, ప్రభుత్వం రహదారులను సురక్షితంగా మలిస్తేమనం వేలాది ప్రాణాలను కాపాడగలము. రహదారులు కేవలం ప్రయాణానికి మార్గాలు కాదు, ప్రాణాలను రక్షించే బాధ్యత కూడా వహించాలి. ఇదే ఈ సంక్షోభానికి దీర్ఘకాలిక పరిష్కారం

# స్వదేశీ జాగరణ్ మంచ్ వికారాబాద్ జిల్లా కమిటీ నియామకం




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ కమిటీనీ శుక్రవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాలమూరు విభాగ్ సహా కార్యవాహ కేరెళ్ళి అనంత్ రెడ్డి ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా భానూరు మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ గా ఎం.సుజాత,పర్యావరణ ప్రముఖ్ ఎల్.మహేందర్ రెడ్డి,ప్రచార ప్రముఖ్ యూ.ప్రేమ్ కుమార్ కో కన్వీనర్లు గా కె.వెంకట్ వికారాబాద్, ఈ.ఆంజనేయులు-పరిగి,శివశంకర్-తాండూర్,భానుప్రకాష్ లొంటే-కొడంగల్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ జీ,పాలమూర్ విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,విభాగ్ కుటుంబ ప్రబోధక్ ఎలకంటి పురుషోత్తం,వికారాబాద్ కన్వీనర్ ఈ.సురేష్ గౌడ్, పరిగి కన్వీనర్ కోస్గి కృష్ణ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత మున్సిపాలిటీ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా యంత్రాంగం ప్రజల రక్షణలో అందుబాటులో ఉంది

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత, మెదక్ :** జిల్లా లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి మరియు గాంధీ నగర్ లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలలో అధిక వర్షాలు నేపథ్యంలో భారీ వరద నీరు వచ్చి చేరుతుందని పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తున్నామన్నారు. మురికి కాలువలు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు. మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ చేప పిల్లలను వెంటనే అందించాలి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం సబ్సిడీ చేప పిల్లల రాకపోవడంపై ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ రాష్ట్రము అంతటా చెరువులు, కుంటలు, రిజర్వాయిర్ ప్రాజెక్టు నిండుకుండల ఉండిమత్తళ్ళుదునుకుతుంటే. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ చేప పిల్లలు రాక చేపల వృత్తే జీవనధారంగా కొన్ని లక్షలమంది మత్స్యకారులు ప్రభుత్వం వైపుచూస్తున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నమ్మి ప్రతి మత్స్య కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వంవస్తేమా బ్రతుకులు మారుతాయని మత్స్యకారులందరూ కలిసి మద్దతూ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయినా మాట అందరికి తెలిసిందే.కానీ గత సంవత్సరం అధికారులు ,కాంట్రాక్టర్లు కుమ్మక్కయి నాసి రకం చేప పిల్లలు పోయాడంతో పాటు కేటాయించిన చేప పిల్లలు పోయాక దొంగ లెక్కలు చూపి మత్స్యకారులను దగా చేశారని అన్నారు. ఈ సంవత్సరం జులై మాసంలొ అందించే సబ్సిడీ చేప పిల్లలు సెప్టెంబర్ మాసం వచ్చినప్పటికి ప్రభుత్వం ఇవ్వకపోవడం మత్స్యకారులు ప్రభుత్వం పై కన్నెర్ర చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలపడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి జీవనధారం కోల్పోయిన మత్స్య కారులకు భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీస్ శాఖ ఎవరికి తొత్తుగా వ్యవహరించదు

పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షకీల్ పాషా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ శాఖ ఏ పార్టీ కో, ఏ వ్యక్తి కో తొత్తుగా వ్యవహరించదని నిజామాబాద్ పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షకీల్ పాషా వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కమాండో కంట్రోల్ రూమ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాలకు లోబడి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు పని చేస్తుందన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోసారి పోలీసులను కించపరిచే విధంగా వ్యాఖ్యానించిన, అనుచిత వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ప్రశ్నించగా, భవిష్యత్తులో మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తప్పనిసరిగా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలో పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డీజే లను నిషేధిస్తూ పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటే దీనిని తప్పుగా అభివర్ణించడం సమంజసం కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రతినిధులు చందూలాల్, సాయిలు, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలుర హాస్టల్లో ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం జరిగింది.ఎక్కడా నీళ్లు నిలువకుండ హాస్టల్ తో పాటు పరిసర ప్రాంతమంతా శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -హాస్టల్ విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరచిపోకుండా ప్రతి శుక్రవారం కొనసాగిస్తున్న వర్కర్స్ ను అభినందించారు.ఇప్పటిలాగే శుక్రవారం అనే కాకుండా,ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం హాస్టల్ ను శుభ్రంగా ఉంచాలని సూచించారు.అక్కడక్కడ ఎందుకు పనికిరాని ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు నివారించడానికి రసాయిన మందులు పిచికారి చేశారు.మనం శుభ్రత పాటిస్తే సగం రోగాలకు దూరం అయినట్టే అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు,వర్కర్స్ నరేష్,ఆంజనేయులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు





**అక్షరవిజేత,మెంటాడ :** మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో కూర కాయలు,పత్తి, మొక్కజొన్న పంటలు విరిగి నేలపాలు కావడంతో పండిస్తున్న రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆరు కాలము ఎండనక వాననక కష్టపడి పనిచేసిన రైతుల కష్టాలు తీరడం లేదని వాపోతున్నారు. పురుగు మందులకు, ఎరువులకు షావుకారుల దగ్గర అప్పులు తీసుకువచ్చి పిల్లాపాపలతో కష్టపడిన దినం గడవటం లేదని ఎంతో కొంత పంట వచ్చినా దాన్ని అమ్ముకునే క్రమంలో దళారుల బెడద తప్పడం లేదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ భారీ వర్షాల కారణంగా మా బ్రతుకులు అతలాకుతలమవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.ఆయా అధికారులతో పంటలను పరిశీలించి ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



**అక్షరవిజేత, పాపన్నపేట :** నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఘనంగా సన్మానించారు. జోగిపేట లక్ష్మీదేవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో టేక్మాల్ మండల విద్యాధికారి పి సుజాత, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, పి యశ్వంత్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం వి సుజాత, స్కూల్ అసిస్టెంట్ ఎన్ వరప్రసాద్, జి స్వప్న, బి అశోక్, ఎం మల్లేశ్వరి, పి వెంకటేశం, టి జి ఎం ఎస్ జూనియర్ లెక్చరర్ ఎస్ సాయిలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి బాలమణి, సెకండరీ గ్రేడ్ టీచర్స్ బి రవీందర్, కె. సంగమేశ్వర్, ఎన్ శ్రీకాంత్, హెచ్ రాములు, జి సింధూర, జి మమత లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులు కల్లేటి సంగమేశ్వర్ ను అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహా



**అక్షరవిజేత,పాపన్నపేట :** నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన టేక్మాల్ మండల ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ హెచ్ఎం కల్లేటి సంగమేశ్వర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించి సన్మానించారు. అందోల్ నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం జోగిపేట (సంగుపేట) లక్ష్మీదేవి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి,అదనపు కలెక్టర్, డిఇఓ, ప్రముఖులు హాజరయ్యారు. నియోజకవర్గం ఉత్తమ టీచర్ పురస్కారానికి ఎంపికైన కల్లేటి సంగమేశ్వర్ కు మంత్రి దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం,మెమొంటో,ప్రశంసపత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహాయ సహకారాలు అందిస్తాం





కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం అమలు విషయమై సమీక్షిత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం, పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే తోడ్పాటు తదితర అంశాలపై వర్చించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు. సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యు రసూల్ బీ, డీడీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, యూఎన్ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మేరీ ఏసుపాదం



**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్టీపీఏ) రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మంకు చెందిన మేరీ ఏసుపాదం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మహాసభ గురువారం హైదరాబాద్లో జరగగా ఆ ఎన్నికల్లో మేరీ ఏసుపాదం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1990లో పిజిటి గా వైరాలో ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె జూనియర్ లెక్చరర్ ఆత్మకూర్ గ్రేడ్ 2, గ్రేడ్ 1 ప్రిన్సిపాల్ గా పనిచేసి డిప్యూటీ సెక్రటరీగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. డిప్యూటేషన్ పై నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, -రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో పని చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా శాఖలో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా -మేరీ ఏసుపాదం మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మేరీ ఏసుపాదం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన -సందర్భంగా పలువురు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్, -ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, కొలికొండ శరత్బాబు, తాడి అంజలి, లక్ష్మి సుజాత తదితరులు అభినందనలు తెలిపారు.

# సికింద్రాబాద్ వైఎంసిఏ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ వైఎంసిఏ లో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం సికింద్రాబాద్లోని వైఎంసిఏ ప్రాంగణంలో వైఎంసిఏ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ %c% మల్టీఫేయిత్ ప్రోగ్రామ్ సెంటర్ ను కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వల్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే అద్దూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ వైఎంసిఏ తో నాకు ఎంతో అనుబంధం ఉంది. నా కాలేజ్ రోజులలో ఇక్కడే క్రికెట్ ఆడేవాడిని. వైఎంసిఏ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మైనారిటీలకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనారిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తున్నారని మంత్రి తెలిపారు. అందరూ ఐక్యంగా ఉండి మన హక్కులు కోసం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. వైఎంసిఏ ఆధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో రెండు ఏసీ ఆడిటోరియంలు, గెస్ట్ రూమ్ లు నిర్మించడాన్ని మంత్రి అభినందించారు. సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్, వైఎంసిఏ 150 వార్డు కార్పొరేటర్ కొంటం దీపిక, వైఎంసిఏ చైర్మన్ జయాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చెయ్యండి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** సీ.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై నిబంధనల మేరకు రెవెన్యూ రికవరీ యాక్టును అమలుపర్చాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. డిఫాల్ట్ మిల్లర్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, వారి నుండి రావాల్సిన మొత్తం ఎంత, ఇప్పటి వరకు ఎంత రికవరీ చేశారు తదితర వివరాలను ఒక్కో డిఫాల్ట్ రైస్ మిల్ వారీగా సంబంధిత మండల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లులతో పాటు, మిల్లర్లకు చెందిన ఆస్తులను ట్రేస్ చేయించాలని, అవసరమైతే ఆస్తుల వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కరాఖండిగా తేల్చి చెప్పారు. సీ.ఎం.ఆర్ నిధులు పూర్తి స్థాయిలో రికవరీ కావాల్సిందేనని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకముందు తాను సీఎంఆర్ రికవరీపై ప్రతి వారం సమీక్ష జరుపుతానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించాలని అన్నారు. ఈ సందర్భంగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, సభ్యుల పేర్లను చేర్చాలని కోరుతూ వచ్చే దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి ఆమోదం తెలపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ డీ-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను రూపుమాపాలి

బాల్య వివాహాలతో అమ్మాయిపై దారుణమైన ప్రభావం

బాల్య వివాహాలను రూపుమాపాలి

సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సమాజంలో బాల్యవివాహాలను రూపుమాపేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పరిధిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో పురోహితులు, పలు మసీదుల్లో ఖాజీలతో సాధన ఎన్జీఓ ప్రతినిధులు బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 39 దేశాల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అమ్మాయిల జీవితంపై దారుణమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహం చేయడంతో కొంతమంది నిరక్షరాస్యులుగా మారిపోతున్నారని, అంతేకాకుండా హింసకు గురై మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ముఖ్యంగా ప్రసూతి, శిశు మరణాలు పెరిగిపోతున్నాయని వెల్లడించారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నర్సింహులు, జి.రమేష్, రోజా, పురోహితులు, ఖాజీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ అస్మత్పేట్లో "షేర్గల్లి" నేమ్ప్లేట్ ఆవిష్కరణ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ అస్మత్పేట్లో "షేర్ గల్లి" నేమ్ప్లేట్ను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సయ్యద్ ఏజాజ్, భాయ్ అల్తాఫ్ రాజా, మత పెద్దలు పాల్గొన్నారు. డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, హరినాథ్, అడ్డు బాబు, మట్టి శ్రీనివాస్, అశోక్తో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

మొదటి వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఘన నివాళులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో వర్ధంతి సభలో పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు. 1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు సీతారాం ఏచూరి ఢిల్లీ జవహర్ లాల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఇందిరా గాంధీ జవహర్లాల్ యూనివర్సిటీ కి చైర్మన్ గా ఉన్న ఆమె పదవికి రాజీనామా చేయాలని 5000 మంది విద్యార్థులతో ఆమె ఇంటిని ముట్టడి చేసి ఆమె పదవికి రాజీనామా చేయించినటువంటి మహా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ప్రస్తుతము దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలు బిజెపి ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి ఎంతకైనా తెగిస్తా ఉన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి ముస్లింలు, క్రిస్టియన్లు దళితులు వీళ్లను టార్గెట్ పెట్టుకుని దేశంలో బీహార్ పైన విపరీతంగా దాడులు చేస్తా ఉన్నారు, వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు జీఎస్టీ రేట్లు తగ్గించడం అంటే బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతా ఉన్నాయి. కాబట్టి జీఎస్టీ రేట్లు తగ్గించినారు ఈ దేశ ప్రజల పైన ప్రేమ ఉండి కాదు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ఆర్ఎస్ఎస్ బిజెపి వాళ్లు గట్టి ప్రయత్నం చేస్తా ఉన్నారు, వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. వీటిని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామేలు, ఈ.నర్సింహ, జెగన్, జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య, పి.అంజయ్య, ఎ.నర్సింహ, జంగయ్య, బుగ్గ రాములు, జెగన్, మున్సిపల్ కార్య దర్శి చింతపట్ల ఎల్లేశ, పార్టీ మండల నాయకులు పురుషోత్తం, వెంకటేష్, రాజు, వెగ్నేష్, శారదా, అరుణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గొర్రెల మృతి

సుమారు100 పైగే మృతి. 30 సంవత్సరాలుగా వీటితోనే జీవనం.

ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబికుల వేడుకోలు .





**అక్షర విజేత, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని లెంకలగడ్డ గోదావరి సమీపంలో గురువారం రాత్రి సుమారు 8:30 9 గంటల ప్రాంతంలో పిడుగు పడి 100కు పైగా గొర్రెలు మృతి చెందినట్లు గొర్రె కాపర్లు తెలిపారు మేత కోసం అంబటి పెళ్లి గ్రామానికి చెందిన కాటేపుల సమ్మయ్య 20 గొర్రెలు కార్రేపుల ఆది 20 కాటేపుల కరుణాకర్ 20 మల్లేష్ 20 పున్నమి చంద్రుడు చెందిన 20 మేత కోసం లింకలగడ్డ సమీపంలోకి గోదావరి వద్ద పడుకొని పెట్టి దుట్టా జాలి వేసి భోజనం కోసం అంబటి పెళ్ళికి ఇంటికి రాగా భోజనం అనంతరం వెళ్లి చూసేసరికి 100కు పోయిన గొర్రెలు భారీ వర్షానికి పిడుగుపాటుకు చనిపోయినట్టు వారి తెలిపారు. తమ వృత్తి గొర్రె కాపర్లమని మొత్తం గొర్రె చనిపోవడంతో వీధిన పడ్డామని గత 30 సంవత్సరాలుగా వీటి ద్వారానే జీవన ఉపాధి పొందుతున్నామని పిడుగుపాటుతో ఆ జీవన విధానం అస్తవ్యస్తమైందని కన్నీరు పర్యంతమయ్యారు కుటుంబ సభ్యులు. ప్రభుత్వపరంగా సహాయం అందించి జీవనోపాధి కోల్పోయిన మాకు ఆదుకోవాలని కోరుతున్నారు.

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తాం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు









**అక్షరవిజేత ,అందోల్- జోగిపేట :** అందోల్ నియోజకవర్గం జోగిపేట లో సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి లోటు తీరనిది ఆయన స్ఫూర్తి తో ఉద్యమాలు ముందుకు తీసుకెళ్తామని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు అన్నారు ఈ సందర్భంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా జోగిపేటలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష ఉద్యమాల పట్ల చురుకుదనంగా వ్యవహరిస్తూ జెఎన్యు యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకునిగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి అఖిలభారత జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగారని ఆయన స్ఫూర్తి ఆయన ధైర్యం చాలా గొప్పదని ఎమర్జెన్సీ టైములో దేశ ప్రజల కోసం అప్పటి ప్రధాని ఇంధిర గాంధీనే ఎదిరించిన ధైర్యశాలి, లౌకిక విలువల కోసం నిరంతరం పరితపించిన మేధావి అని దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి 37 పార్టీలను ఏకం చేసి ఇండియా కూటమికి ఏర్పాటుకు కృషిచేసిన గొప్ప మేధావి ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆయన ఆశయాలు సాగించడానికి కార్మిక ఉద్యమాలు ప్రజా పోరాటాలు రైతు సమస్యల పై నిరంతరం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ ఏరియా కమిటీ సభ్యులు రాములు కృష్ణ వెంకటేశం మహేష్ యాదగిరి రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం ఆసుపత్రిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం తప్పు అని ఖండిస్తున్నాం

## విలేకరుల సమావేశంలో సాయిరాం హాస్పిటల్ యాజమాన్యం




**అక్షర విజేత ఖమ్మం:** రోగుల ఆరోగ్య శ్రేయస్సు మా ఆసుపత్రి ప్రధాన కర్తవ్యం. నాటువైద్యం (పసరు), మూఢనమ్మకాలు నమ్మకండి. బిడాక్టర్ జంగాల సునీల్ కుమార్ జంగాల రాజేశ్వర్ రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా గత 8 సంవత్సరాలుగా హెపటైటిస్-బి టీకా ఉచితంగా అందరికీ అందిస్తున్నామన్నారు.

**ఖమ్మం వైద్య విభాగం:**

ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిరాం ఆసుపత్రి అధినేత డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ – మా ఆసుపత్రి గురించి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పును ఖండిస్తున్నామని తెలిపారు. ఇటీవల మా ఆసుపత్రిలో చికిత్స పొందిన 13 ఏళ్ల బాలుడు కాలేయం క్షీణత (సిరోసిస్) వ్యాధి సమస్యలతో ప్రాణాపాయస్థితిలో ఉండి మా ఆసుపత్రికి తీసుకురాగా, గ్యారంటీ లేదు, గవర్నమెంట్ ఆసుపత్రిలో చేరవమని చెప్పాము, మీ ప్రయత్నం మీరు చెయ్యండి. మీ హాస్పిటల్ లో చేర్చుకొమ్మని బాలుడు తల్లి దండ్రులు ప్రాధేయ పడితేనే వైద్యం చేయడానికి అంగీకరించాను ఆ బాలుడు అంతకు ముందు పసర నాటువైద్య మందులు వాడినట్లు, అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కాలేయ పరీక్షలు బయాప్సీ చేయించుకున్నట్లు, హైద్రాబాద్ లో బాబుకు కాలేయ మార్పిడి చేయాలని సూచించారని, ఆ తర్వాత మళ్లీ పసర నాటువైద్యం వాడటంతో మూత్రపిండాల వైఫల్యంతో పాటు కాలేయం పనితీరు దెబ్బతిని మెదడుకు ప్రభావం చూపే వ్యాధి (ఎన్సెఫలోపతి) సమస్యలు తలెత్తాయని వివరించారు. తీవ్రప్రాణాపాయస్థితిలో ఉన్న ఆ బాలుడిని మరలా నాలుగు రోజులు ఆలయంలో ఉంచి, చివరి ప్రయత్నంగా మా సాయిరాం ఆసుపత్రికి తీసుకువచ్చారని, బాబు పరిస్థితి అప్పటికే చెయ్యి దాటిపోయింది తెలిపారు. రోగి పరిస్థితి గురించి ఆయన బంధువులకు స్పష్టంగా వివరించామని, తల్లి దండ్రుల అంగీకారంతోనే మా ప్రయత్నంగా చికిత్స అందించామని అన్నారు. వైద్యం అందించే సమయంలో రోగి తల్లి దండ్రులు బంధువులను కూడా నేరుగా చికిత్స విభాగంలోకి అనుమతించి, రోగి పరిస్థితిని ఎప్పటికప్పుడు వివరించామని, రోగి చేతులు కాళ్ల కదుపుతున్న దృశ్యాలను వీడియోలను మీడియాకు చూపించారు ఈ విషయంపై సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో అనవసరమైన అపోహలు కలుగుతున్నాయని, మా ఆసుపత్రి ఎల్లప్పుడూ ప్రభుత్వ మార్గదర్శకాలు, వైద్య నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా, నమ్మకమైన వైద్య సేవలు అందిస్తోందని డాక్టర్ జంగాల సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు , డాక్టర్ జంగాల స్వాతి. డాక్టర్ సురేందర్ రెడ్డి, డాక్టర్ నారాయణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలు బిప్రాణదాతలు

## ఇది ఒక దేవుడిచ్చిన వరం

## డాక్టర్. ధనరాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్ నందు శుక్రవారం రోజు కే హైమవతి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ధనరాజ్. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రక్తదానం అనేది తోటి మనిషిని బ్రతికించడానికి దేవుడు ఇచ్చిన వరం అన్నారు. రక్తదానం చేయడం చాలా సురక్షితమని ,రక్త దాతలు ఏమైనా వ్యాధులతో ప్రమాదం పొంచి ఉంటే ప్రాథమిక దశలో గుర్తించవచ్చునన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రతిరోజు ఎన్నో శస్త్ర చికిత్సలలోను,ప్రమాదం జరిగినప్పుడు,ముఖ్యంగా డెలివరీ సమయంలోనూ సీజనల్ వ్యాధులు బాధితులకు రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు.సమయానికి రక్తం దొరకక ఎందరో ఇబ్బందులు పడుతున్నారని రక్త దాతలు ముందుకొచ్చి ప్రాణా దాతలు అయినందుకు ఆరోగ్య సమాజానికి మీరు అందిస్తున్న పాత్ర ఎనలేని దానికొనియాడినారు.రక్తదాతలందరినీ అభినందించారు. ఇందులో 54 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వివిధ కారణాల చేత 30 మందిని మాత్రమే ఎలాంటి వ్యాధులు లేకుండా (బిపి,షుగర్, ఇతర సమస్యలు లేని) వారిని గుర్తించి,రక్తం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజనల్ అధికారి ఆర్డీవో చంద్రకళ.ఆర్ఎంఓ రాము. రాజేష్, డాక్టర్ మంజుల, పేతాలోజిస్ట్ డాక్టర్ భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ , ల్యాబ్ టెక్నీషియన్స్ శివ కిషోర్, విద్యాసాగర్, దేవేందర్, హెడ్ నర్స్ ఉమా ,ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మెహరాజ్ భాను, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, ఆధ్వర్యంలో రక్తదాతలు అందరికీ సేపులు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. రోటరీ క్లబ్ సభ్యులు ,యువజన సంఘ సభ్యులు.యువతి, యువకులు,హాస్పిటల్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమని విజయవంతం చేసినారు.

# ముసాపేటలో యువకుడు బావిలో పడి మృతి






**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం ముసాపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ముసాపేటకు చెందిన బైకాని గంగమేశ్వర్ (18) అనే యువకుడు బావిలో మృతదేహంగా కనుగొనబడ్డాడు ఫిర్యాదుదారు బైకాని దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం, గంగమేశ్వర్‌కు దాదాపు 1½ సంవత్సరాల క్రితం టేక్మల్ మండలం హసన్మొహమ్మద్‌పల్లె గ్రామానికి చెందిన ఎక్కల మానసతో వివాహం జరిగింది. ఆ వివాహానంతరం గంగమేశ్వర్‌ను అత్తింటివారు దత్తత తీసుకున్నారు. అయితే, కుటుంబ విభేదాల కారణంగా మూడు నెలల క్రితం మానస ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో గంగమేశ్వర్‌పై ఆరోపణలు నమోదై, అతను జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండి, ఇటీవలే జైలు నుండి విడుదలయ్యాడు. గత 11వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు గంగమేశ్వర్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. 12వ తేదీ ఉదయం గ్రామ శివార్లలో గోండ్ల రాములు బావి వద్ద అతని ఫోన్, బట్టలు కనిపించాయి. అనంతరం స్థానికులు గాలింపు జరిపి, ఉదయం 9:30 గంటలకు అతని మృతదేహాన్ని బయటకు తీశారు. జైలు కస్టడీ అనుభవం వల్ల వచ్చిన భయంతోనే కుమారుడు నిరాశకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ మరణంలో అనుమానాస్పద అంశం ఏదీ లేదని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మీర్పేట్ హౌసింగ్ బోర్డు లో వాటర్ వాష్ సెంటర్ ఘనంగా ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించారు. నిర్వాహకులు కాంగ్రెస్ నాయకులు సి హెచ్ సురేష్ ముఖ్య అతిథులు పరమేశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– ముందుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నిర్వాహకులను అభినదిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. దేశ భవిష్యత్ కి యువతే వెన్నెముక అన్నారు. హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ నిర్వాహకులు మన్నికైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన ప్రెసిడెంట్ కప్పర్ సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బండిరాల కిషోర్, రాయని ఉదయ్ కిరణ్, మల్లేష్, సురేష్ గౌడ్, అజిజ్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఆకాష్, మహేందర్, బాలకృష్ణ, బీసీ సంగం జేఏసీ చైర్మన్ వెంకన్న గౌడ్, చిన్న, రాజు, నవీన్ గౌడ్, జెమినీ, గణేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# ఎంపీపీఎస్ పాఠశాలలో స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం చిన్న కిస్టాపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు,వివిధ సంఘాల ప్రతినిధులు, కుకునూరుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనిఫాం దాతలను ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి విశేష సహకారం అందించిన పంజాల ప్రశాంత్ గౌడ్ ను కూడా శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్య ను అంగీకరించి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సి.ఎం.ఓ. రంగనాథ్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ చిన్న శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి అశోక్,సుధారాణి, వెంకటేశం,రేఖ,గ్రామస్థులు రాజు గౌడ్, సదనద్ గౌడ్, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలం పరిధిలోని తెలంగాణ కర్ణాటక సరిహద్దు కృష్ణ నది బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపిన వివరాలు అతి వేగంగా వచ్చిన ఒక వాహనం అదుపుతప్పి కర్ణాటక బస్సు టైర్ కిందకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాహనదారుడికి రెండు కాళ్లు విరిగి, తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టేక్మాల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నర్సింహారెడ్డి







**టేక్మాల్(మెదక్) అక్షర విజేత :** టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాగారెడ్డి గారి నర్సింహారెడ్డి ని నియమించినట్లు జిల్లా అధికారి కరుణాకర్ ఉత్తర్వులను జారీ చేశారు. అధికారి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నర్సింహారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నర్సింహారెడ్డికి జిల్లా అధికారి కరుణాకర్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జీవో 386 ప్రకారం కొత్తగా కొలువు దీరిన పాలక వర్గం శాహేదల్లా దర్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం పాలక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు యూసూఫ్, మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధరచారి, కిషోర్, మజార్ తదితరులు ఉన్నారు.కొత్తగా చైర్మన్ గా ఎన్నికైన నర్సింహారెడ్డిని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి మహేశ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మాన్ కిషన్, పాపయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, శ్రీకాంత్ ఉన్నారు

# రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా?

## మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:-** రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను బయటపెట్టినందుకు ఖమ్మం జిల్లా టీ-న్యూస్ జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల యూరియా కోసం పడుతున్న సమస్యలను ప్రస్తావించినందుకు జర్నలిస్టును వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం సరికాదని, రైతుల సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలి కానీ జర్నలిస్టుల పైన కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నామ డిమాండ్ చేశారు.

# ఉప రాష్ట్రపతి చిత్రం వేసిన రామకోటి రామరాజు

## 15వ ఉప రాష్ట్రపతిగా సి. పి రాధాకృష్ణన్

## సబ్బుబిళ్ళ మీద అద్భుత చిత్రం ఆవిష్కరణ






**అక్షర విజేత గజ్వేల్ :** భారత్ దేశ 15వ ఉప రాష్ట్రపతిగా శు క్రవారం రోజు న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో సి. పి. రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా అయన చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి శు భాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమ శిక్షణతో, ఆర్ఆర్ఎస్ సిద్ధాంతాలతో క్రింది స్థాయి నుంచి అంచేలంచెలుగా నేడు ఉప రాష్ట్రపతి స్థాయికి రావడం కృషి, పట్టుదలే కారణం అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ గా రాజీనామా చేసి ఉపరాష్ట్ర పతిగా బాధ్యతలు స్వీకరించారు. సల్ప వ్యవధిలోనే ఇద్దరు ముఖ్యమంత్రులతో పనిచేసిన అనుభవం రాధాకృష్ణన్ దే అన్నారు.

# మా ఊరికి బస్ సౌకర్యం కావాలంటూ ధర్నాకు దిగిన మహిళలు





**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని మాదన్నపేట గ్రామ మహిళలు మా ఊరికి బస్సు సౌకర్యం కావాలని గ్రామ శివాలయ చౌరస్తాలో రోడ్డుపైన బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీనితో అంబాల పరకాల హనుమకొండ రూపంలో వెళ్లే బస్సులు కంటాత్మకూరు వాగు వస్తున్నందున వయా మాదన్నపేట మీదుగా నడుస్తుండడంతో వాటిని అడ్డుకొని మాకు ఒక్కటైనా పూర్తిస్థాయిలో బస్ సర్వీస్ నడపాలని పట్టు పట్టి భీష్మించుకొని రోడ్డు పైన కూర్చోవడంతో బస్సు ఆటో ద్విచక్ర వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులు కమలాపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని వారంలోగా మీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని మహిళలకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల పద్మ ,వివోఏలు, పల్లె రమాదేవి, డి .రజిత, మండల బీసీ సంఘం అధ్యక్షులు కత్తి రమేష్, రాజమహమ్మద్, మహిళా సంఘాల సభ్యులు ,రాధ, సుగుణ, స్వప్న, రాజమ్మ, మాలతి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ పట్టించుకోని అధికారులు

## అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలి





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామ శివారులో గుర్రాల జగన్నాథం పొలం వద్ద రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని రాత్రి సమయంలో అటుగా వెళ్లే వాహనదారులకు కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ రోడ్డు కంటే కిందికి మూల మలుపు వద్ద ఉండడంవల్ల వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయంటూ వెంటనే విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బాటసారులు ఆరోపించారు. ఉదయం, సాయంకాలం పశువులు కూడా అదే రోడ్డుపైన సంచరిస్తాయి కావున, పొరపాటున పశువులు తగిలితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయంటూ ఆవేదన వెళ్లబుచ్చుకుంటున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రస్తుతం వర్షాకాలం కావున ట్రాన్స్ఫార్మర్ చుట్టూ గడ్డి అనేకంగా ఉందని గేదలు అటుగా వెళితే విద్యుత్ ఘాతానికి గురవుతాయి కావున ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని రైతులు, గ్రామస్తులు, వాహనదారులు కోరారు.

# రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా గుంత... ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు...

## చెట్టుకొమ్మనే ప్రమాద సూచిక



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం నుండి తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రమాద సూచికగా గుంతలో చెట్టుకొమ్మను ఏర్పాటు చేశారు. ఈ రహదారి కందరుపల్లి హైవేకు, మద్నూర్ కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏర్పడిన గుంత కారణంగా వాహనదారులు పరమాదాల బారిన పడే అవకాశం ఉందంటున్నారు. ఏ ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూచేల చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ బిచ్కుందలో ఐక్యుఏసి మరియు ప్లేస్మెంట్ సెల్ సంయుక్తంగా ప్రో మైండ్స్ స్కిల్ కేటలెస్ట్ సంస్థ వారి చేత డిగ్రీ అనంతరం ఉద్యోగ అవకాశాలలో ఎలాంటి మెలుకువలు సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ కే .గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఆత్మ న్యూనత భావం ,మరియు స్కిల్స్ పై అవగాహన లేమితో పోటీ ప్రపంచంలో రాణించలేకపోతున్నారని వాటిని అధిగమించే స్కిల్స్ ను అవగాహన కల్పించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అశోక్ రావు, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధం

**సుమారు 4 లక్షల ఆస్తి నష్టం,**

**మూడు లక్షల నగదు 15తులాల బంగారం కాపాడిన ఫైర్ సిబ్బంది**

**అగ్ని మాపక సిబ్బందికి అభినందనలు తెలియజేసిన ప్రజలు**





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొండవార్ రాకేష్ హెూల్ సేల్ ఏజెన్సీ దుకాణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగింది. దీంతో ఒక్కసారిగా దుకాణంలో మంటలు చెలరేగి, నిమిషాల్లోనే మంటలు వ్యాపించి దుకాణం అగ్నికి ఆహుతైంది. దుకాణంలో మంటలు భారీ స్థాయిలో ఎగిసిపడడంతో స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్ సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై విజయ్ కొండ ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక సిబ్బందికి, పోలీస్ సిబ్బంది స్థానికులు సహాయం అందించడంతో మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 4 లక్షల 50 వేల వరకు ఆస్తినష్టం జరిగిందని దుకాణం యజమాని కొండవార్ రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... రూ.3లక్షల నగదు,15 తులాల బంగారం కాపాడి యజమానికి అందజేశామన్నారు. ఇందులో లీడింగ్ ఫైర్ మెన్ నర్సింలు, సిబ్బంది రాణ ప్రతాప్, హరీష్, రాజును ప్రజలు అభినందించారు.

# హసిని గాయత్రి ఆసుపత్రిలో ఆడశిశువు జననానికి ఉచిత డెలివరీ సేవలు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్దశంకరంపేటలోని హసిని గాయత్రి హాస్పిటల్ లో డాక్టర్ శంకర్ శుభవార్త తెలిపారు. ఆడశిశు వు పుట్టిన తల్లుల కోసం ఒక సంవత్సరం పాటు ఉచిత డెలివరీ సేవలు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ "సమాజంలో ఆడపిల్ల పుట్టినప్పుడు కుటుంబాలు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందుతుంటారు. ఈ సమస్యను తగ్గించడమే కాకుండా ఆడపిల్ల పుట్టినందుకు ఆనందాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాము" అని పేర్కొన్నారు. ఆసుపత్రి తరఫున తీసుకున్న ఈ సేవా కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయుక్తం కానుందని, తల్లుల ఆరోగ్య రక్షణకు, ఆడపిల్లల పుట్టుకకు ప్రోత్సాహం కలిగిస్తుందని స్థానికులు అభినందించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు**



**అక్షర విజేత గజ్వేల్ :** విద్యార్థి దశ ఎంతో కీలకమని విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఒకటో వార్డు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం రోజు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ డ్రాయింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి బహుమతులు బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఎంతో చక్కగా విద్యను అభ్యసిస్తున్నారని పాఠశాలకు మరికొన్ని మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయని ప్రభుత్వంతో పాటు దాతలు సహకరిస్తే పాఠశాలను మరింత అభివృద్ధి దిశలో నడిచే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఖైరున్నీసా, రజిత, డ్రాయింగ్ పోటీలో ప్రథమ బహుమతి పొందిన మోహన ప్రియ, రెండవ బహుమతి పొందిన అక్షర, మూడవ బహుమతి సంజయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అక్షర విజేత ముదిగొండ:-** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమి లో ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి లేకుండా పట్టా భూములలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న వారిపై అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై మరియు ప్రభుత్వానికి చెందిన మున్నేరు పారివాహ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న పట్టా దారులపై చర్యలు తీసుకోవాలని ముదిగొండ చింతకాని మండల ఎమ్మార్పీఎస్ కమిటి ముదిగొండ తాసిల్దార్ సునీత ఎలిశబెత్ కి వినతి పత్రం అందజేశారు చేశారు.... ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్ లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి ?1000 వసూలు చేస్తున్నారు , ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నరు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జిలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లకి భారం పడుతుంది.. ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని, పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలికపొంగు వెంకటరావు, గూడూరు వీరాస్వామి, వీరభద్రం, చింతకాని మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు, పగిడిపల్లి రవీంద్ర బాబు,జొన్నలగడ్డ పుల్లరావు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద ఒకేషనల్ కళాశాల నూతన కార్యవర్గం ఎన్నిక

**విద్యార్థులలో దేశభక్తి పెంచుతూ భారతదేశంలో విద్యార్థులని ఒక స్టూడెంట్ ఆర్మీల తయారుచేసే ఆర్గనైజేషన్ - ఏబీవీపీ**



**అక్షరవిజేత.దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వివేకానంద ఒకేషనల్ నూతన కళాశాల ఏబీవీపీ ఆధ్వర్యంలో కమిటీను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న కేవలం నలుగురు వ్యక్తులతో స్థాపించబడిన సంస్థ ఈరోజు ప్రపంచంలోనే నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా నిలిచిందని అలాగే ఏబీవీపీ చేసే కార్యక్రమాల గురించి వారు వివరించారు. దేవరకొండ లోని జూనియర్ కళాశాల ఆటస్థల ప్రాంగణంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ నిర్వహించొద్దని ఏబీవీపీ పోరాటం చేసిందని, కధనబేరి మార్పు కోసం మహా ఉద్యమం అనే కార్యక్రమాన్ని చేపట్టి గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి విజయం సాధించిందని అన్నారు. అదేవిధంగా కరోనా సమయంలో ఏబీవీపీ చేసిన సేవా కార్యక్రమాల గురించి అదే సమయంలో చేపట్టిన కోటివృక్ష అభియాన్ అనే కార్యక్రమం గురించి ఏబీవీపీ దేశం కోసం పనిచేసే విధానాన్ని క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. నూతనంగా కమిటీలో ఎన్నికైన వారు వివేకానంద ఒకేషనల్ నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా ఈ. హరీష్ కార్యదర్శిగా ఆర్. మౌనిక , జాయింట్ సెక్రెటరీగా ఏ. రాకేష్, ఏ. శివ, ఎల్. అపర్ణ, వైస్ ప్రెసిడెంట్ గా జె. అరవింద్, యు. ప్రవళిక, ఆర్. అలేఖ్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర గర్ల్స్ కన్వీనర్ ఎస్. కావ్య, దమ్ముజు అమితేష్, భూష రాజు రాకేష్, శివశంకర్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం డిపో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జెఎసి డిమాండ్**



**అక్షర విజేత ఖమ్మం:** గత ఐదు రోజుల నుండి భద్రాచలం ఆర్టీసీ డిపోలో పెరిగిన పని భారాలకు,మస్టర్ల కుదింపుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి ఖమ్మం రీజియన్ ఆర్టీసీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి(జెఎసి)సంపూర్ణ మద్దతు తెలియజేసింది. యాజమాన్యం తక్షణమే సమస్య ని పరిష్కారం చేయాలని జెఎసి డిమాండ్ చేసింది. భద్రాచలం డిపో మేనేజర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కార్మికులపై అధిక పని భారాలు మోపుతూ మూడు రోజుల మస్టర్ డ్యూటీ లను రెండు రోజులకు,రెండు రోజుల మస్టర్ డ్యూటిలను ఒక్క రోజుకు కుదించి కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని,చిన్న చిన్న పొరపాట్ల కు ఛార్జ్ షీట్స్ ఇచ్చి నిర్దాక్షిణ్యంగా ఇంక్రిమెంట్ తీసివేస్తున్నారని అన్నారు.ప్రశ్నించిన వారిని తీవ్ర భయభ్రాంతులకు గురించేస్తూ యూనియన్ లు లేవనే సాకుతో కార్మికులను కట్టు బానిసలుగా చూడడాన్ని జెఎసి గా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి భద్రాచలం డిపోలో జరుగుతున్న ఆందోళనలను నివారించే చర్యలు చేపట్టాలని,చట్ట వ్యతిరేకంగా అమలు చేస్తున్న డ్యూటీ లను వెంటనే రద్దు చేసి మోటార్ ట్రాన్స్ పోర్ట్ యాక్ట్(ఎంటిడబ్ల్యూ) ప్రకారం డ్యూటీ లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.లేనియెడల ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా అన్నీ సంఘాల (జెఎసి) ఆధ్వర్యంలో ఉద్యమ%శీ% చేపట్టాల్సివొస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఖమ్మం రీజినల్ మేనేజర్ కార్యాలయం లో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ)ఆధ్వర్యంలో పర్సనల్ ఆఫీసర్(పి.ఓ) సంపత్ కుమార్ కు మెమోరాండం అందించి సమస్య ని తక్షణమే పరిష్కరించాలని జెఎసి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం రీజినల్ ఆర్టీసీ జేఏసీ నాయకులు ఎ.కృష్ణ,వినోదరావు(తెలంగాణ మజ్దూర్ యూనియన్),పి.సుధాకర్,జి.మాధవరావు(స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్),పి.రమేష్,బుచ్చిబాబు (ఎంప్లాయీస్ యూనియన్),బి. హనుమంతరావు(స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్), ఆర్.టి.రావు (నేషనల్ మజ్దూర్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

# అనాసాగరం గొర్రెల

**సంఘానికి జానయ్యచేసిన సేవలు మరువలేనివి ట**

**నోముల జానయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్**



**అక్షర విజేత నేలకొండపల్లి:** నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నోముల జానయ్య అనారోగ్యం తో మరణించారు. జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబుయాదవ్ జానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, జానయ్య లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చి నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల జానయ్య చాలా సౌమ్యులని, అనాసాగరం గ్రామ గొర్రెల సంఘానికి దాదాపు 15 సంవత్సరాల పాటు చేసిన సేవలు మరువలేనివని,ఏదయినా సమస్య వస్తే జిల్లా సంఘానికి తెలియజేసి సమస్య ను పరిష్కారం చేసుకునేవారని, అలాంటి వ్యక్తి మన మధ్యలేక పోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో వారి కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీటి పర్యంతమైంది. యాదవులు భారీ ఎత్తున చేరుకొని అంత్యక్రియలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు యడ్ల తిరుపతయ్య జిల్లా యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాస్, గట్టు సింగారం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు భారీ మల్సూర్, మరియు యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్స్ బిడ్ గెలిచిన సందర్భంగా కలెక్టర్ ను కలిసిన ఉద్యోగ జేఏసీ





**అక్షర విజేత ఖమ్మం:-** రాజీవ్ స్వగృహ కి సంబంధించి ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ బిడ్ లో గెలిచిన సందర్భంగా ఈరోజు గౌరవ ఖమ్మం జిల్లా కలెక్టర్ ని ఉద్యోగ సంఘాల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ప్లాట్స్ దక్కించుకోవడానికి ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగుతూ టెండర్ ను దక్కించుకొని విజయాన్ని అందుకున్న మీరు ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. ఫ్లాట్స్ అందరూ వినియోగించే విధంగా వారికి దాని యొక్క ప్రాధాన్యతను వివరించినందుకు ముఖ్యంగా ఫ్లాట్స్ కి సంబంధించిన విధి విధానాలు తెలియజేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఎన్జీఓస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు, టిజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరంపల్లి రాంబాబు . బి .శారద . వై. మంజుల బి నాగేంద్ర కుమారి టిఎన్జీఓస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ ,వెంకన్న, దుర్గా ప్రసాద్, హరికృష్ణ కోణార్, ప్రభాకరా చారి రుక్మారావు,రమేష్, దిలీప్,సాయి, అస్లామ్, శంకర్,మంగ పాల్గొన్నారు.

# కామారెడ్డి సభ వాయిదా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంత్రి సీతక్క లు గ్రౌండ్ ను పరిశీలించి వర్షాల కారణంగా సభ నిర్వహణకు అనుకూలంగా లేదని అధిష్టానానికి తెలియజేశారు ఈనెల 15న జరిగే సభను వాయిదా వేసి ఒకటి ఒక రెండు రోజుల్లో తేదీని ప్రకటిస్తామని తెలిపార.

# రోడ్డు ప్రమాధాలపై క్రాష్ ఇన్వెస్టిగేషన్ తప్పనిసరి

**సిపీ సాయి చైతన్య**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. సేవ్ లైవ్ పౌండేషన్ అధ్వర్యంలో శుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం. ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుంది అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది ప్రతిష్టత్మకంగా తీసుకొని, సమర్థంగా ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి, రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించ నున్నారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం, బాధితులకు న్యాయం కలగడం, భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుంది అని అన్నారు. కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బంది కి తెలియజేయాలని తెలిపారు. ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వరెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ,ఈధర్ మేనేజర్ వర్షా నిహాంత్,సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు సాహెల్ మోటో, నూర్ ఖాట్టర్ పాల్, చిరాగ్ కాటేగర్, సి.టి.సి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాం, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లు, ఐ.టి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్య ఆరోగ్య సదస్సును విజయవంతం చేయండి



**అక్షర విజేత ఏదిలాపురం మున్సిపాలిటీ:-** ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు ఏదులాపురం మున్సిపాలిటీ ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అనగా 14/9/2025 రోజున మారుతి కార్ షోరూం పక్కన కిసాన్ కన్వెన్షన్ హాల్లో సాయంత్రం నాలుగు గంటలకు ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కె వై రామచంద్ర రావు చే ఆహార నియమాలపై అవగాహన కల్పించబడును. ఉరుకుల పరుగుల జీవితంలో పని ఒత్తిడి కారణంగా ఏమి తినాలి, ఏమి తినకూడదు, ఎప్పుడు తినాలి , ఎంత తినాలి, ఎలా తినాలి .... మొదలగు విషయాలు తెలియక పోవడం వలన అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నాము. మనకు వచ్చే రోగాలు 95% మనం తినే ఆహారము పీల్చే గాలి వలనే వస్తాయి. కావున ప్రతి మనిషికి ఏమి తినాలి అనే విషయాలపై పూర్తి అవగాహన అవసరం. రోగం వచ్చిన తర్వాత మందులు వాడటం కంటే రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.కావున ఏదులాపురం , ఖమ్మం మున్సిపాలిటీ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సంఘ అధ్యక్షులు ఎస్ విజయ్ కోరారు. ఈ కార్యక్రమం ప్రారంభకులు గా తుంబూరి దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్, అతిధులుగా బైరు హరినాథ్ బాబు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వారు ఈ కార్యక్రమానికి వస్తారని ప్రధాన కార్యదర్శి హాలో హాలో ఎర్రమళ్ళ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య కోశాధికారి, ఊడుగు వెంకటేశ్వర్లు గౌరవ సలహాదారులు, అసోసియేట్ అధ్యక్షులు శోభన్, కిషన్ నాయక్, శంకర్, ధరావత్ రాములు, రామ్ నాయక్, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ళ శ్రీనివాసులు, వీరన్న వెంకట రమణ, హరికిషన్ ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు..

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళకు ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు**

**సిసిఐచే పత్తి కొనుగోళ్లపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**అక్షర విజేత ఖమ్మం:-** పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 2025-26 పత్తి సీజన్ లో సిసిఐ చే పత్తి కొనుగోలుపై అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకు పత్తి అమ్మకం లో ఇబ్బందులు లేకుండా, మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో 2025-26 సీజన్ లో 2 లక్షల 25 వేల 613 ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు. ఇందులో 27 లక్షల 7 వేల 356 క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉందన్నారు. 5 సిసిఐ కేంద్రాలు, 9 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కు ప్రతిపాదించినట్లు తెలిపారు. నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర పొందడానికి ఆధార్ తప్పనిసరి అని అదనపు కలెక్టర్ అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు నమోదవ్వాలన్నారు. మద్దతు ధర, తేమ శాతం, కొనుగోళ్లపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, చైతన్యపరచాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సజావుగా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టిఓ వెంకట రమణ, సిసిఐ జిల్లా ఇంచార్జ్ అవినాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, విద్యుత్ శాఖ డిఇ రామారావు, మార్కెట్ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

## రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి

## విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ కారణమని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడలు, యువజన సర్వీసెస్ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. నగరంలోని బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రమంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడారు. రాష్ట్రానికి సరిపడంత యూరియా పంపకుండా కేంద్రం ద్రోహం చేస్తుందని, దీంతో తెలంగాణ రాష్ట్ర రైతుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటివరకు రైతులకు యూరియా సరిపడినంత పంపిణీ చేశామని, ఈ వర్షాకాలంలో పంటలు ఎక్కువగా పండిస్తున్న తరుణంలో యూరియా ఎక్కువ అవసరం ఉన్నందున కొంత ఇబ్బంది కలిగినప్పటికీ, రైతులు కొంతమంది స్టాక్ ఉంచుకోవడంతో ఇతర రైతులకు దొరకడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సిఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రతి సంక్షేమ పథకాలపై, నిధులపై, యూరియా సరఫరా పై మాట్లాడడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కట్టుబడిందని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. బీసీలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లుకు ఇంకా గవర్నర్ ఆమోదం తెలుపలేదని, దీనిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు. కామారెడ్డి లో నిర్వహించబోయే సభ ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలపై ప్రకటన చేస్తామని మంత్రి వాకాటి తెలిపారు. జనాభా ప్రతిపాదన ప్రకారం రిజర్వేషన్ ఉండాలనేది రాహుల్ గాంధీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రిజర్వేషన్ సాధించిన తర్వాతే సంస్థాగత ఎన్నికలకు వెళ్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చూస్తున్నారని,సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దీనికి అనుకూలంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నిర్వహించేందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ పంపించమని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీలను రాజకీయంగా ఎదిగే విధంగా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,ఎమ్మెల్సీ వెంకట్, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు,డైరీ ఫాం కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పేదల కల సాకారం







## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల మండలం సర్పరాజుపూర్ గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా కోరుట్ల మండలానికి సంబంధించి సర్పరాజ్ పూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని లబ్ధిదారులు భూమి విజయ, పెంట లక్మి,పెద్ది గంగు లు పూర్తిచేసుకుని శుక్రవారం రోజున గృహప్రవేశం చేశారు.. ఈ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై, నూతన గృహ ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ,ఆ పథకాలలో ముఖ్యమైనది ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇళ్లను 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తోందినీ అన్నారు..కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.. ఇల్లు లేని వారికి ఇది ఒక గొప్ప పండుగ వాతావరణంలా మారిందనీ గ్రామాల్లో, పట్టణాల్లో పేదలకు అందజేస్తున్న ఈ ఇళ్లు వారిలో నూతన ఉత్సాహం కలిగిస్తుందని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు..ఇల్లు కలిగిన ప్రతి పేదవాడి ముఖంలో కనబడుతున్న ఆ ఆనందం ఇదే ఇందిరమ్మ ఇల్లు పథకం విజయానికి నిదర్శనం అని కొనియాడారు. నూతన గృహ ప్రవేశం అనంతరం లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వానికి , కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు కీ కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కర లింబాద్రి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య,గంగారెడ్డి, గంగ మల్లయ్య,వివిధ హోదాల ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి మితిమీరింది

## తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్‌ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల హెచ్‌ఎంఎస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తెలంగాణ జాగృతి పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను హెచ్‌ఎంఎస్ మరియు సింగరేణి జాగృతి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో అవినీతి భయంకర స్థాయికి చేరుకుందని, ప్రతి కాంట్రాక్టులో 25 శాతం అవినీతి జరుగుతోంది, అందులో 10 శాతం కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని ఆరోపించారు. ఈ అవినీతి వ్యవహారాలపై త్వరలోనే సీబీఐకి ఫిర్యాదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు, పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు, మహిళా కార్మికుల సంక్షేమం, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు వంటి అంశాలపై కూడా హెచ్‌ఎంఎస్ బలమైన పోరాటం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన కవిత, లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థను 42 వేల కోట్ల బకాయిలతో నష్టాల్లోకి నెట్టివేస్తోంది,ఇది కార్మికుల భవిష్యత్తుపై కుట్ర అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం స్పందించకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తాం, రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ జెండా ఎగురబోతోందని కవిత హెచ్చరించారు.

# పొంచి ఉన్న ముప్పు.. ఏఐ సైకోసిస్



ఏఐ చాట్‌బాట్‌లు మన జీవితంలో భాగమయ్యాయి. టెక్నికల్ అంశాలేకాదు.. వంటావార్పు, ఫ్యాషన్ ట్రెండ్స్ అన్నిటిలోనూ ఏఐ ముచ్చటే. అంతలా చాట్ జీపీటీ, జెమిని, గ్రోక్.. లాంటి చాట్‌బాట్‌లను తెగ వాడేస్తున్నాం. కోడింగ్, సెర్చింగ్, రైటింగ్.. అంటూ నాణేనికి ఒకవైపే చూస్తున్నాం! కానీ, మరోవైపు చాలామంది తమ భావోద్వేగాలను పంచుకోవడానికి, స్నేహితులకు బదులుగా వీటితో మాట కలిపేస్తున్నారు. లేచింది మొదలు అన్నీ విషయాల్ని పంచుకుంటున్నారు. ఏమోషనల్ సపోర్ట్ కోరుతున్నారు. రాత్రివేళల్లో ఒంటరితనాన్ని పోగొట్టుకునేందుకు కళ్లు మూతలు పడేలా చాట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఐ చాట్‌బాట్‌లు.. ఆప్యాయత పంచే సాధనాలుగా మారాయి. 'నిన్ను నేను అర్థం చేసుకోగలను' అంటూ పరివిధాలుగా మనసుకి దగ్గరైపోతున్నాయి. ఇప్పుడిది ఓ మానసిక సమస్యగా పరిణమిస్తున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదే ఏఐ సైకోసిస్. చాలామందిలో ఈ కొత్తరకం మానసిక సమస్యలు కనిపిస్తున్నాయట. అన్ని విషయాల్లోనూ ఏఐని గుడ్డిగా నమ్మేయడం, మనిషి కంటే ఏఐ చాలా స్మార్ట్ అనుకోవడం, అన్నిటికీ దానిపైనే పూర్తిగా ఆధారపడటం.. దీన్నే 'ఏఐ సైకోసిస్'గా పిలుస్తున్నారు. వైద్యపరంగా దీన్ని ఇంకా నిర్ధారించనప్పటికీ.. ఈ తరహా సమస్యతో చాలామంది బాధపడుతున్నారట. చాట్‌బాట్‌లతో ఎక్కువ సమయం గడిపిన తర్వాత కొందరి ఆలోచనల్లో మార్పులు వచ్చాయని, భ్రమలకు లోనవుతున్నారని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు ఏఐ చాట్‌బాట్లను సజీవమైనవి నమ్ముతున్నారట! ఏఐతో మాట్లాడి సైన్స్ రహస్యాలు, ఆధ్యాత్మిక సత్యాలు తెలుసుకున్నామని భావిస్తున్నారట! ఎంతలా అంటే కొందరైతే.. వాస్తవిక సంబంధాలను వదిలేసి.. ఏఐ చాట్‌బాట్‌లతో ఎమోషనల్ రిలేషన్‌షిప్ ఏర్పర్చుకునే వరకూ వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

**భ్రమల్లో పరిభ్రమిస్తూ..**

ఏఐ చాట్‌బాట్ మోజులో పడి కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నవాళ్లూ, కుటుంబ సంబంధాలకు దూరమవుతున్న వ్యక్తులూ ఉంటున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఏఐ ఉచ్చులోంచి బయటపడాలని కొందరు మానసిక వైద్య నిపుణుల్ని సంప్రదిస్తున్నారట కూడా! ఇంకొందరు ఆత్మహత్య ప్రయత్నాలకు పూనుకుంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలు ఎందుకు చోటు చేసుకుంటున్నాయని విచారిస్తే.. రకరకాల కారణాలు కనిపిస్తున్నాయి. ఈ చాట్‌బాట్‌లు మన మాటలకు దగ్గరగా, మన భావాలకు దగ్గరగా స్పందిస్తుంటాయి. మనిషిలానే మాట కలిపేస్తూ..

# ఏచూరి ఆశయాలు సాధించాలి

## సిపిఎం మండల కార్యదర్శి



**గరిడేపల్లి అక్షర విజేత :** సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి ఆశయాలు సాధించాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అబ్బీరెడ్డిగూడెం, కీతవారిగూడెం గ్రామాల్లో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాకోబ్ మాట్లాడుతూ, భారత మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం, సోషలిజం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు ఏచూరి గారిని స్మరించుకోవడం గర్వకారణమన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో కులమతాల పేరుతో విభజన సృష్టిస్తున్న తరుణంలో ప్రజా శక్తులను ఏకం చేసి వాటిని ఎదుర్కొన్న ఏచూరి గారు ఆదర్శమని పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. బీజేపీని దేశం నుంచి పారదోలగల శక్తి కమ్యూనిస్ట్ పార్టీలదే అని యాకోబ్ పిలుపునిచ్చారు. తరువాత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్య, రమాదేవి, చిలక కాషయ్య, పెంటయ్య, వేరస్వామి, రాంబాబు, కనకయ్య, సైదమ్మ, పోలేపల్లి లచ్చయ్య, కొమ్ముజడ లింగయ్య, పుల్లమ్మ, నాగమణి, లక్ష్మకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త బాబు నాయక్ 29వ సారి రక్తదానం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని గారకుంటతండ గ్రామానికి చెందిన సామాజికవేత్త, ప్రముఖ బ్లడ్‌డోనర్ గుగులోతు బాబు నాయక్ శుక్రవారం 29వ సారి రక్తదానం చేశారు. గారకుంటతండకు చెందిన ధరావత్ నాగేశ్వరరావుకు ఓపెన్‌హార్ట్ శస్త్రచికిత్స అవసరమవడంతో బి%-%నెగటివ్ గ్రూప్ రక్తాన్ని బాబా నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆపదలో ఉన్నవారికి రక్తదానం, ప్లేట్‌లెట్స్ దానం, అన్నదానం చేయడం నా బాధ్యత. కులమత భేదాలు లేకుండా సహాయం చేయడం ఆనందంగా ఉంటుంది" అన్నారు. పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ, ఖాళీ సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నానని తెలిపారు. రక్తదానం చేయడం తనకూ, తన కుటుంబానికీ గర్వకారణమని బాబా నాయక్ పేర్కొన్నారు.

# గురు నానక్ విద్య సంస్థలో ట్రాఫిక్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ కార్యక్రమం






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యాసంస్థలో జిల్లా రవాణా శాఖా ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, సిబ్బందికి ట్రాఫిక్ నియమాలు, రోడ్ సురక్షిత విధానాలు గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి సుభాష్ చంద్ర రెడ్డి తరపున అసిస్టెంట్ మోటర్ వాహన ఇన్స్పెక్టర్ అనూషా సత్యా ఆమె బృందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్టు ధరించడం పై అవగాహనా, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి ప్రమాదాల గురించి వివరించారు. ఈ విషయాలు విద్యార్థులు, ప్రజలలో రోడ్డు భద్రతకు ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేశారు. ట్రాన్స్‌పోర్ట్ శాఖ బృందం విద్యార్థులతో సంభాషణలు, ప్రదర్శనలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో రోడ్డు నియమాలు పాటించి, రోడ్డు భద్రత కోసం కృషి చేయాలని విద్యార్థులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. గురునానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగనదీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్ఎస్ సైనీ కార్యక్రమానికి హాజరైన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకట రావు, డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీనాథరెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, డాక్టర్ పి.పార్థసారథీ, బాల త్రిపుర సుందరి, ఇతర విభాగ అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన



**గరిడేపల్లి, అక్షర విజేత:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చలికంటి నరేష్ విద్యార్థినులకు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ మోసగాళ్లకు బలికావద్దని, ఎటిఎం, బ్యాంక్ ఖాతా, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికీ చెప్పకూడదని సూచించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయరాదని, సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబరుకు, వేధింపులపై 100కు ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళలపై వేధింపులు జరిగితే సూర్యాపేట షీ టీమ్ నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తరువాత పోలీస్ కళాబృందం విద్యార్థినులకు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శైలజ, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, కళాబృందం ఇన్‌ఛార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, గురులింగం, కృష్ణ, ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు పాల్గొన్నారు.


# సిపిఐ నేత ధనుంజయ నాయుడు గణ సన్మానం



**అక్షర విజేత గరిడేపల్లి :** ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ధూళిపాళ ధనుంజయ నాయుడుకు గరిడేపల్లి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. మండల అధ్యక్షుడు కడియాల అప్పయ్య నాయకత్వంలో కందుల వెంకన్న, కాలం సైదులు, తాళ్లూరు విజయ్ తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల పునరేకీకరణ జరుగుతుందన్నారు. బీజేపీ దేశాన్ని మతం పేరుతో విభజించే ప్రయత్నాలు చేస్తోందని, వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చిందని, ప్రస్తుతం యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో సమానత్వం, రైతాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టుల పాత్ర మరింత కీలకమని, పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తనకు రాష్ట్ర కౌన్సిల్‌లో స్థానం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రజల అండ కావాలని కోరారు.

# చిగురుమామిడి మండలంలో మత్తడి దూకుతున్న చెరువులు

## పొంగిపొర్లుతున్న ఎల్లమ్మ వాగు,మోయతుమ్మెద వాగు..





**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండి నిండుకుండలను తలపిస్తున్నాయి. ఏకదాటిగా కుండపోత వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.రాత్రి కురిసిన భారీ వర్షానికి సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వరద నీరు చేరింది.ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు తెల్లవారు ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలోకి వరద నీరు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్వామివారి భక్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇందుర్తి నుండి కోహెడ కు వెళ్లే బ్రిడ్జి వద్ద ఎల్లమ్మ వాగు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎల్లమ్మ వాగు వద్ద హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని మంత్రి పొన్న ప్రభాకర్ ను చిగురుమామిడి కోహెడ మండలాల ప్రజలు వేడుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వరదలు రావడం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుర్తి పాఠశాల ప్రాంగణం నీటితో నిండిపోయింది.మండలంలోని గ్రామాల్లో తాహసిల్దార్ ముద్దసానీ రమేష్,ఎంపీడీవో బాసం మధుసూదన్ లు పర్యటించారు. చెరువులు, రోడ్డు, స్కూళ్ళ లో వరద నీళ్లు నిలిచి ఉండటంతో స్థానిక సిబ్బంది తో తత్కాలిక మరమ్మతులు చేపించారు.వరద ఉధృతికి కెనాల్ లు నిండి తెగిపోయే ప్రమాదంలో ఉన్నాయి. అదే విధంగా కొన్ని గ్రామాల్లో గ్రామాల మధ్య రోడ్లు కొట్టుకుపోయాయి. కొంతమేర పంటలు నష్టపోయినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షంతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వావ్.. ఆమె ఫుల్ ఖుషీ





కాలం ఎంత మారినా.. నేటికీ అతివ గడప దాటాలంటే తల్లిదండ్రుల అనుమతి కావాలి. భర్త తోడుగా ఉంటేనే విహారయాత్ర! కుటుంబం వెంట ఉంటే తీర్థయాత్ర! అంతేకానీ, ఆమె తన స్నేహితులతో ఊరు దాటడమూ గగనమే! ఇలాంటి ఒంటరిగా విహారయాత్రలకు వెళ్లే ఆడవాళ్లు సాహస వనితల్లాగానే కనిపిస్తారు. కుటుంబ సమేతంగా పర్యాటక ప్రాంతాలు చుట్టిరావడం తప్ప.. ఫ్యామిలీ లేకుండా విహరించాలనే ఆలోచన కూడా చాలామంది మహిళలకు రాదు! కానీ, సుమిత్ర సేనాపతి రంగప్రవేశం తర్వాత సీన్ మారింది. మగువలంతా మనసైన పర్యటనలకు సై అంటున్నారు. ఆమె ప్రారంభించిన 'వావ్ క్లబ్'తో గుంపులు గుంపులుగా అతివలంతా విహార యాత్రలకు వెళ్లొస్తున్నారు. సోలో పర్యటనలూ చేస్తూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రపంచాన్ని చూసి రావాలనే కోరికతో ఉన్న మహిళల కోరిక నెరవేరాలంటే చాలా ఆటంకాలు దాటాలి. ప్రయాణ మార్గంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఉంటాయి. చదును చేసి రహదారి వేస్తే జర్నీ సాఫీగా సాగిపోతుంది. లోతైన నదులను వారధులు దాటిస్తాయి. అలాగే ట్రావెల్ చేయాలనుకునే మహిళలకూ ఎదురయ్యే అవరోధాలను వావ్ క్లబ్ దాటిస్తుంది. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని పరిస్థితులు. భద్రతకు భరోసా లేకపోవడం, మగతోడు ఉంటేనే ట్రావెల్ అనే పాత మాటలు కట్టిపెట్టి, చేయిచేయి కలిపి సాహస యాత్రలు చేసొద్దామని వావ్ క్లబ్ కొత్త హామీ ఇస్తున్నది. 2005లో సుమిత్ర సేనాపతి ఈ క్లబ్‌ను ప్రారంభించారు. ఇరవై ఏళ్లుగా వేల సంఖ్యలో మహిళా బృందాలకు కొత్త ప్రపంచాన్ని చూపిస్తున్నారు. సాధారణ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా కూడా మహిళలు పర్యటనకు సిద్ధం కావొచ్చు. కానీ, ఆ బృందంలో ఉండే మగవాళ్లతో సమస్యలు రావొచ్చనే భయం. పదిమంది పురుషుల మధ్య నలుగురు మహిళలు ప్రయాణం అంటే ఆలోచించాల్సిందే! ఇక కుటుంబ సభ్యులు లేకుండా ప్రయాణం అంటే ఆగిపోవాల్సిందే! ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న మహిళలు వావ్ క్లబ్‌ని ఎంచుకుంటే ప్రపంచంలోని 52 అద్భుతమైన పర్యాటక ప్రదేశాలకు తేలిగ్గా వెళ్లి, సంతోషంగా చూసి రావొచ్చు.

### లీడ్ టు వండర్ వరల్డ్

ట్రావెలర్‌గా ఎన్నో దేశాలు చూసొచ్చిన సుమిత్ర సేనాపతికి ప్రపంచ పర్యాటకం కొట్టిన పిండి. ప్రపంచాన్ని చుట్టి రావడం కోసం 50 పర్యాటక ప్రదేశాలతో నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేసుకుని ఆమె వావ్ క్లబ్‌ని నిర్వహిస్తున్నారు. లడఖ్ ప్రాంతంలో ఎత్తయిన పర్వతాల మధ్య ఉన్న లేహ్‌లో విమానం దిగి 'ఆడవాళ్లం ఎక్కడికైనా వెళ్లొస్తాం. ఏదైనా చూసొస్తాం' అని చాటే ప్రయాణం 2005లో మొదలైంది. ఇక అప్పటినుంచి ఆమె ఆగింది లేదు. ఏడాది తర్వాత విదేశీ విహారాలు మొదలుపెట్టారు. ఈజిప్ట్‌లో దిగి నైలు నది నాగరికత వెంట నడిచివచ్చారు. మూడో ఏడాదిలో ఆనందాల రాజ్యం భూటాన్‌కు బయలుదేరారు. పులుల అభయారణ్యంలో విహరించారు. సుమిత్ర నాయకత్వంలో ఆసియా, ఆఫ్రికా, ఐరోపాతోపాటు మంచు ఖండం అంటార్కిటికానూ మహిళలు చుట్టొచ్చారు. మగవాళ్ల తోడు, సహకారం లేకుండా మహిళల నిర్వహణ, మహిళల మార్గదర్శనంలో సంతోషంగా విహరించడం విదేశీ పర్యాటకులకూ ఆశ్చర్యం కలిగిస్తున్నది.

### ట్రావెల్ ఫ్రెండ్‌షిప్

సుమిత్రకు పర్యాటక ప్రాంతాల ఆనుపానులే కాదు చారిత్రక విశేషాలు, సాంస్కృతిక ప్రత్యేకతలన్నీ తెలుసు. ఆ విశేషాలను చెబుతూ ఆమె తనతో వచ్చిన మహిళలనూ నడిపిస్తున్నారు. ఇలా వావ్ క్లబ్ ద్వారా ట్రావెల్ చేసే మహిళలు జోధ్‌పూర్ సూఫీ ఫెస్టివల్‌ని ఎంజాయ్ చేసి, వియత్నాంలో విందారగించి, బోర్డెక్స్ (ఫ్రాన్స్)లో వైన్ సేవించి, అర్జెంటీనాలో టాంగో డ్యాన్స్ ఆడి.. భారత్‌కు వస్తారు. సీజన్ సీజన్‌కు పర్యాటక ప్రాంతాలు మారతాయి. సీజన్‌కి తగ్గ ఫెస్టివల్స్, ఆహారం, మరెన్నో విశేషాలు తెలుసుకుని వాటిని చేరుకునే తారీఖుల్లో ప్రయాణాలు చేస్తుంటారు. విహార పర్వంలో సాంస్కృతిక పర్యాటకం ఎక్కువమందిని ఆకట్టుకుంటుంది. ఈ మహిళల బృందం ఆయా దేశాల్లో మహిళల అలంకరణ, కట్టుబొట్టుని చూసిరాదు. వాళ్ల ఆహార్యాన్ని ధరించి వస్తుంది. పర్యటనకు వచ్చిన మహిళలు కుటుంబాలకు దూరంగా ఉన్నామనే భావన రాకుండా యాత్రికులంతా ఒక కుటుబంలా కలిసిపోయేలా ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలను వావ్ క్లబ్ నిర్వహిస్తుంది. మహిళలకు ఉండే అభిరుచులను బట్టి మహిళలే ఇవి నిర్వహించడం వల్ల వాళ్ల మధ్య స్నేహభావమూ పెరుగుతుంది. వావ్ క్లబ్‌లో చేరడం వల్ల పర్యాటకం పట్ల ఆసక్తి ఉన్న మహిళలతో కలిసి ప్రపంచాన్ని చుట్టి రావడమే కాకుండా తోటి ట్రావెలర్స్‌తో స్నేహం ఏర్పడుతుంది. ఆ స్నేహంతో భవిష్యత్‌లోనూ మళ్లీ మళ్లీ వావ్ క్లబ్ ద్వారా కలుసుకుని మరికొన్ని రోజులు మరో ప్రాంతానికి వెళ్తుంటారు. తమ పర్యటన ఇంట్లో వాళ్లకు భారం కాకుండా మళ్లీ ట్రావెల్ చేయదలుచుకున్న మహిళలు ఈ వావ్ క్లబ్‌తో కొనసాగుతున్నారు. పర్యాటక బృందాలనే కాదు సోలో ట్రావెల్‌ని కూడా వావ్ క్లబ్ నిర్వహిస్తున్నది. ఒంటరిగా ప్రకృతి అందాలను చూసిరావాలనుకునే మహిళల భద్రతకు కావాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలన్నీ సంస్థే చూసుకుంటుంది. టూర్ డిజైన్, ట్రావెల్, హాస్పిటాలిటీ అంతా వాళ్ల బాధ్యతే! మొత్తంగా మహిళల్లో నిద్రాణమై ఉన్న విహార వాంఛను తట్టి లేపడమే కాదు, మది కోరిన మధుసీమలను చుట్టివచ్చేలా వావ్ క్లబ్ చేస్తున్నది కదూ!

# షాపింగ్ జనరేషన్



ఒకప్పుడు షాపింగ్ సందడి అంటే.. పండుగలకో, శుభకార్యాలకో మాత్రమే కనిపించేది. కానీ, జెన్-జెడ్ మాత్రం.. నిత్య షాపింగ్ మంత్రం పఠిస్తున్నది. అయితే, అన్నిటికీ ఆన్‌లైన్ మీదే ఆధారపడే ఈ తరం.. విచిత్రంగా షాపింగ్ కోసం ఆఫ్‌లైన్ స్టోర్లకు క్యూ కడుతున్నది. పేమెంట్ టెక్నాలజీ కంపెనీ.. 'అడియన్' నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 18 నుంచి 27 ఏండ్ల వయసుగల వారిలో దాదాపు మూడు వంతుల మంది (73 శాతం).. కనీసం వారానికి ఒకసారైనా ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శిస్తారట. ఈ విషయంలో బేబీ బూమర్లు (1946-1964 మధ్యలో పుట్టినవారు) 65 శాతం మాత్రమే ఉన్నారట. ఈ సర్వేలో పాల్గొన్న జెన్-జెడ్ షాపర్లలో దాదాపు సగం మంది (49 శాతం) ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తూ.. ఆయా సంస్థలకు చెందిన స్టోర్ల నుంచి డెలివరీ పొందుతున్నారట. అదే.. బేబీ బూమర్ల విషయానికి వస్తే.. 28 శాతం మంది మాత్రమే ఇలా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి, స్టోర్ల నుంచి డెలివరీ తీసుకుంటున్నారట. ఇలా.. ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శించి, నచ్చిన వస్తువును కొనుగోలు చేయడం మంచి అనుభవమని 57 శాతం మంది చెబుతున్నారు. అదే సమయంలో.. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయడం కూడా తమకు సౌకర్యంగా ఉంటుందని జెన్-జెడ్ అంటున్నది. ముఖ్యంగా, ఖరీదైన వస్తువులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తామని 38 శాతం మంది చెప్పగా.. ఇందుకు భిన్నంగా ఆఫ్‌లైన్ స్టోర్లను ఆశ్రయిస్తామని 37 శాతం మంది చెప్పారు. 'డిజిటల్ ప్రపంచంలోనే బతుకుతారు' అనే పేరు తెచ్చుకున్న జెన్-జెడ్.. షాపింగ్ విషయానికి వచ్చేసరికి ఆ హద్దులను చెరిపేస్తున్నారని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఎందుకంటే.. వారు చాలా వేగవంతమైన, ఒత్తిడి లేని షాపింగ్ అనుభవాన్ని కోరుకుంటున్నారట. మరో విషయం ఏమిటంటే, స్టోర్లలో షాపింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. జెన్-జెడ్ తరం కొన్ని నిబంధనలను పాటిస్తున్నది. బిల్లింగ్ దగ్గర ఆలస్యమైనా.. చెక్ అవుట్ లైన్లు పొడవుగా ఉన్నా.. షాపింగ్‌ను వదిలేస్తున్నారట. అంటే.. అప్పటిదాకా సెలెక్ట్ చేసుకున్న దుస్తులు, వస్తువులను అక్కడే వదిలేసి వెళ్తున్నారట. అలా.. క్యూ లైన్లలో వేచి ఉండటం ఇష్టంలేక షాపింగ్‌ను వదిలేస్తున్నట్లు 60 శాతం మంది చెప్పారు. తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతులు (క్రెడిట్ కార్డ్, యూపీఐ) లాంటివి అందుబాటులో లేకున్నా.. వీరు షాపింగ్ వదిలేస్తారట.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్‌అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# ఇప్పటికీ మీరే మా నమ్మకం



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న విషయం చాలామందికి తెలియదని ఇటీవలి ఉదంతాలు చెప్తున్నాయి. స్వతహాగానే ఇది రేవంత్‌రెడ్డికి కోపం తెప్పించింది. అదే సమయంలో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయి ఏడాది దాటినా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతిక్షణం కేసీఆర్, కేటీఆర్‌ను గుర్తుచేస్తున్నాయి. కేరళలో గత నవంబర్‌లో జరిగిన 'టీఐఈ కేరళ 2024'కు హాజరైన కేటీఆర్‌ను మంత్రిగా పేర్కొంటూ వేదికపై ఆహ్వానించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తానిప్పుడు మంత్రిని కాదని కేటీఆర్ చెప్పినా.. తమకు అలాగే గుర్తున్నారని వారు చెప్పడం గమనార్హం. ఈ రెండు ఘటనలను బట్టి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాల్సింది చాలానే ఉందన్నది నిపుణుల మాట. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'.. ఈ మాట నేను అంటున్నది కాదు. ఇటీవల కేరళ లోని కొచ్చిలో టీఐఈ (ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్) అనే అంతర్జాతీయస్థాయి సంస్థ ఏర్పాటుచేసిన ప్రముఖుల సమావేశంలో వ్యాఖ్యాత కేటీఆర్‌ను వేదిక పైకి ఆహ్వానిస్తూ తెలంగాణ ఐటీ పరిశ్రమలశాఖ మంత్రిగా సంబోధించారు. 'ఇప్పుడు కాదు' అని కేటీఆర్ సవరించిన సందర్భంలో వ్యాఖ్యాత మరో మాట అన్నారు. 'ఇంకా మేము మిమ్మల్ని మంత్రి గానే భావిస్తున్నాం. విశ్వసిస్తున్నాం' అని ఆ మాటలకు అర్థం. పారిశ్రామిక ఐటీ రంగ నిపుణులపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కేటీఆర్ ప్రభావం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఆ వ్యాఖ్యాత మాటలే తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో ఐటీ పురపాలక పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని చూసిన వారు ఎవరైనా నిజాయతీగా ఆ మాట అని తీరాల్సిందే. కేటీఆర్ మంత్రి పదవి పోయి, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంకా కేటీఆర్‌ను మంత్రిగా సంబోధించడం, ముఖ్యమంత్రి పేరును మర్చిపోవడం వంటి సంఘటనలు కాకతాళీయమే అయినప్పటికీ ప్రజలపై వారి ముద్ర ఏ స్థాయిలో ఉందన్నది మాత్రం వెల్లడవుతున్నది. హైదరాబాద్ పేరు ప్రతిష్ఠలు ప్రపంచం నలుదిశలా వ్యాపించేలా కేటీఆర్ చేపట్టిన కార్యక్రమమే 'ఫార్ములా ఈ' రేస్. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాలు పోటీ పడినప్పటికీ ఈ రేసును హైదరాబాద్‌కు రప్పించడంలో కేటీఆర్ వ్యవహార దక్షత ప్రదర్శించి విజయం సాధించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం 'ఫార్ములా ఈ' రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ఠ పెరిగిందని పేర్కొనడం గమనార్హం. 'ఫార్ములా ఈ' రేస్ వివాదం ముదిరి పాకానపడటం రాష్ట్ర భవిష్యత్తుకు క్షేమకరం కాదని మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా ఈ' రేస్ పరమార్థం గ్రహించి రేవంత్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తే బాగుండేది. పైగా సాధించి తెచ్చిన కేటీఆర్ మీద అభియోగాలు మోపింది. అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నది. కేసీఆర్ మీద కోపం ఉంటే ఎన్నికల్లో, రాజకీయాల్లో తేల్చుకోవాలి. కానీ, ప్రజలకు, ప్రాంతానికి మేలు చేసే పథకాలను, కార్యక్రమాలను, ప్రాజెక్టులను ఏ ప్రభుత్వానివైనా కొనసాగించాలి తప్ప నీరు కార్చడం న్యాయం కాదంటున్న ప్రజల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. వివాదాలు, భయాలు సృష్టిస్తే పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయి అసలుకే మోసం వస్తుందన్న నిపుణుల హితవచనాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదు. ఉద్యమ సమయంలో నాటి సమైక్యవాది లగడపాటి రాజగోపాల్ ఓ సందర్భంలో కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులు సైతం కన్నీరు పెట్టుకునే రోజు వస్తుందని శాపనార్థాలు పెట్టారు. రెండు జర్మన్ దేశాలు కలిసినట్టుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలు తిరిగి కలిసే అవకాశం ఉందని కొందరు అంచనాలు వేశారు. కర్నూలుకు చెందిన అప్పటి ఎంపీ హైదరాబాదులో సీమాంధ్రులకు రక్షణ లేదని, తుపాకులు ఇవ్వాలని అడిగాడు. కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారు. మొత్తంగా తెలంగాణను ఒక విఫల రాష్ట్రంగా, వికల రాష్ట్రంగా చూపించడానికి, హైదరాబాద్‌ను తెలంగాణకు కాకుండా చేయడానికి స్వరాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో వ్యతిరేక శక్తులు చేయని ప్రయత్నం అంటూ లేదు. ఓటుకు నోటు ఆ కుతంత్రాల్లో భాగమే. ఇప్పుడు ఆ కుట్రలు వివిధ రూపాల్లో మళ్లీ మొలకెత్తుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేసీఆర్ పరిపాలన దక్షత, కేటీఆర్ కార్యశీలత వల్ల హైదరాబాదులో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు కేసీఆర్ వైపు వచ్చి చేరారు. పిల్లకోడిని గద్దలు తన్నుకుపోకుండా తల్లికోడి కాపాడుకున్నట్టు ప్రత్యర్థుల కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ కేసీఆర్ హైదరాబాద్‌ను కాపాడుకున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ (బీఆర్‌ఎస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 సీట్లలో సాధించినవి కేవలం 3 కాగా, 2015 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 150 సీట్లకు గాను 99 సాధించింది. హైదరాబాద్ ప్రజలలో వచ్చిన మార్పుకు అది తొలి సంకేతం. గ్రేటర్ చరిత్రలో ఏ పార్టీ ఈ స్థాయిలో ఏకపక్ష విజయం సాధించలేదు. ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారంతో హైదరాబాద్ అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో కేటీఆర్ వందకు వంద మార్కులు కొట్టేశారు. 2009లో తొలిసారిగా అసెంబ్లీ బరిలో దిగినప్పుడు కేటీఆర్ ఉద్యమకారుడే కానీ రాజకీయాలకు కొత్త. పైగా ఆ ఎన్నికల నాటికి సిరిసిల్ల నియోజకవర్గం టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)కు వడ్డించిన విస్తరి కాదు. అంతకుముందు అక్కడ గెలిచిన చరిత్రా లేదు. అయినా సిరిసిల్ల బరిలో దిగి నాటి నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి ప్రచార బాధ్యతలు నిర్వహిస్తూ సొంత నియోజకవర్గానికి ఒకటికి రెండుసార్లు వెళ్లినా సిరిసిల్ల ప్రజలు అర్థం చేసుకొని అక్కున చేర్చుకొని ఆదరించారు. తెలంగాణ ఉద్యమంలో అందరితోపాటు కేటీఆర్ కేసులు ఎదుర్కొన్నారు. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇక ఆయా రంగాల్లో కేటీఆర్ ప్రసంగాలను ప్రస్తుత ప్రభుత్వ అధినేతల ప్రసంగాలను పక్కపక్కనే ఉంచి సోషల్ మీడియా ఓ ఆటాడుకుంటున్నది. కేటీఆర్ ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి నిలదీసి ప్రశ్నిస్తున్నందుకు సహించలేక ఎటూ పాలు పోక మాంత్రికుల వేషాలు, మాయోపాయాలు, ఆంక్షలు, అభియోగాలకు తెగిస్తున్నారు. మొన్న ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని మరో కొత్త కేసు పెట్టారు. ఇక ఫార్ములా కేసు వ్యవహారం న్యాయస్థానం దాకా వెళ్లింది. ఏం జరుగుతుందో కాలం నిర్ణయిస్తుంది. కాగా, కేటీఆర్‌ను ఉద్దేశించి ఆ కేరళలో అన్న మాటలు తెలంగాణలో పదేపదే ప్రతిధ్వనిస్తున్నాయి. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా ఇవి తెలిస్తే వెంటనే తింటారు



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

**ప్రాణాంతక వ్యాధులు రావు..**

డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.


**అధిక బరువు, షుగర్‌కు చెక్..**

డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..**

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

# చీకట్లో షేక్‌హ్యాండ్‌లు రాష్ట్రంలో
# రాజకీయ సహజీవనం చేస్తున్న ఆ రెండు పార్టీలు!



**అక్కడక్కడా ఒకటీ, రెండు చిన్న.. చిన్న సంపన్న దీవులున్న దారిద్ర్య మహా సాగరం మన దేశం**

జనతా పార్టీ ప్రభుత్వ పతనానంతరం 1983లో ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ కన్యాకుమారి నుంచి రాజ్‌ఘాట్ వరకు భారత యాత్ర పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేసిన అనంతరం ఈ దేశ పరిస్థితి మీద చేసిన వ్యాఖ్య ఇది. ఇదేదో అలవోకగా ఊసుపోక చెప్పిన మాట కాదు. ఆరు నెలలకు పైగా సుదీర్ఘకాలం సుమారు 5 వేల కిలోమీటర్ల పొడవునా కొండలు, కోనలు, వాగులు, వంకలు, నదులు, దుర్గమారణ్యాలు దాటుతూ పాతిక ఇండ్లు కూడా లేని కుగ్రామాల నుంచి కాంక్రీట్ జంగిల్ వంటి మహా నగరాల దాక వందలాది గ్రామాలు, పట్టణాలు, నగరాలు, ఆవాసాలు అన్నీ సందర్శించి.. అక్కడి పరిస్థితులు పరిశీలించి ఆకళింపు చేసుకొని ఆ అనుభవంతో చెప్పిన మాటలివి. చంద్రశేఖర్ పర్యటన పొడవునా ఆకలి తాళలేక విషపు గడ్డలు తింటున్న వైనాలు, గుక్కెడు మంచి నీటికోసం కిలోమీటర్ల కొద్దీ కడవల మీద కడవలు పెట్టుకొని మహిళలు నడిచి వెళ్తున్న దృశ్యాలు.. పశువులు కొనలేక రైతు కుటుంబ సభ్యులే నాగలి లాగుతున్న ఘటనలు.. ఒక్కరంటే ఒక్కరు కూడా అక్షరాస్యుల్లేని గ్రామాలు రహదారులు, మరుగుదొడ్లు, పాఠశాలల్లేని పల్లెలు.. ఇలా ఎన్నెన్నో బాధలు ఆయన చూశారు. అదే సమయంలో నిరక్షరాస్యులైన ప్రజలు కూడా వార్తలు వినడానికి గ్రామ పంచాయతీ రేడియో మైకుల ముందు గుమిగూడిన చైతన్యాన్ని చూసి ఆశ్చర్యపడ్డారు. ఆ రోజుల్లో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రేడియోలో వార్తలను ప్రజలంతా వినగలిగేలా బయట మైకు పెట్టి ప్రసారం చేసేవారు. స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి నలభై ఏండ్లు. అయినా దేశ పరిస్థితిలో పెద్ద మార్పు లేదు. దారిద్ర్యం, నిరక్షరాస్యత, ఆకలికేకలు, వలసలు అన్నీ అప్పటిదాకా కేంద్రాన్ని ఏలిన జాతీయపార్టీలు దేశానికి వారసత్వంగా అందించిన కానుకలు! అప్పుడే కాదు ఇప్పటికీ పరిస్థితి ఏమీ మారలేదు. దారిద్ర్య సాగరం వంటి ఈ దేశంలోని ప్రజల దుర్భర పేదరికాన్ని.. అవసరాలను.. అమాయకత్వాన్ని ఎన్నికల్లో నిస్సిగ్గుగా వాడేసుకొని కల్లబొల్లి హామీలిచ్చి ఆ తర్వాత కాడి పారేయడంలో అన్నింటికన్ని పార్టీలు ఆరితేరాయి. ప్రజల అమాయకత్వం పెట్టుబడిగా దొంగ హామీల రాజకీయాలను నడపడంలో కాంగ్రెస్ ఆరితేరితే మతాన్ని ఆలంబనగా చేసుకొని రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టడంలో నాలుగాకులు ఎక్కువే చదివిన పార్టీ బీజేపీ. దేశమంతా కొట్టుకునే ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో మాత్రం చెట్టాపట్టాలేసుకు తిరుగుతున్నాయి. బీఆర్ఎస్‌ను దెబ్బ కొట్టడం అనే ఏకైక లక్ష్యంతో రాజకీయ సహజీవనం చేస్తున్నాయి. కాంగ్రెస్ కాలికి ముల్లు గుచ్చితే బీజేపీ కంట నీరుబుకుతుంటే.. బీజేపీ కాలికి దెబ్బ తాకితే కాంగ్రెస్ నొప్పితో బాధపడుతున్నది. ప్రతి వ్యవహారంలోనూ చీకటి రాత్రి షేక్‌హ్యాండ్ రాజకీయాలే. తాజాగా లో ఈ బంధం పట్టపగలు నగ్నంగా బయటపడింది. అసలు అవినీతికి ఆస్కారమే లేని అంశంలో రాష్ట్రం ఏసీబీ కేసు పెడితే.. ఆ వెంటనే కేంద్రం ఈడీ కేసు పెట్టడమే దీనికి ప్రబల సాక్ష్యం. అంతేకాదు, ఏదో జరిగిపోయినట్టు కాంగ్రెస్ కథలల్లి మీడియాలో వెదజల్లుతుంటే.. బీజేపీ నాయకులు అరెస్టు చేయాలని జైల్లో పెట్టాలని దానికి తాలింపు వేస్తున్నారు. కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలకు దిగుతుంటే వెనకుండి బీజేపీ సహకరిస్తున్నది. వాస్తవానికి ప్రజల మేలు కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం లేదా మంత్రులు నిర్ణయాలు తీసుకుంటారు. ప్రతి నిర్ణయం క్యాబినెట్ తీర్మానం జరిగాకే చేయాలంటే కుదరదు. కొన్ని అంశాల్లో తక్షణమే స్పందించాల్సి ఉంటుంది. ముందు నిర్ణయం తీసుకొని తర్వాత క్యాబినెట్‌లో ఆమోదింపజేసుకోవడం అనేది ఒక సంప్రదాయంగా వస్తున్నది. ఫార్ములా రేసులో కూడా తక్షణ స్పందన అవసరం కాబట్టే రాష్ట్రానికి మేలు జరిగే నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి వచ్చే ప్రభుత్వం క్యాబినెట్ దాన్ని ఆమోదించుకుంటుంది. ప్రభుత్వం అనేది కంటిన్యూ ప్రాసెస్ కాబట్టి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అంతకుముందు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోవాలి. అది పక్కనబెట్టి కక్ష సాధింపు చర్యలకు దిగడం అనైతికం. ఇదే పద్ధతిలో రేపు రాఫెల్ కొనుగోళ్ల విషయంలో ఇంకో ప్రభుత్వం వచ్చి దాన్ని తిరగదోడి విచారణ జరిపితే ఏం జరుగుతుంది? దేశీయ బొగ్గు కొనుగోళ్లకు విదేశీ బొగ్గు కోటా తప్పనిసరి నిర్ణయాన్ని తిరగదోడితే ఎవరు జైలుకు వెళ్తారు? అలాగే మూసీ సుందరీకరణ, లగచర్ల భూముల సేకరణ విషయంలో రాబోయే ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ఏం జరుగుతుంది? ఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అంతిమంగా అది ప్రజల ప్రయోజనాల కోసమా? లేదా అన్నదే ముఖ్యం. అది వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు నడుపుతుంటే కేంద్రం దానికి వత్తాసు పలుకుతున్నది. ఇక్కడ ఏసీబీ కేసు నిలవదనే వార్తల మధ్య ఆగమేఘాల మీద ఈడీ కేసు నమోదు చేసింది. వేధింపులకు వ్యవస్థలను వాడుకోవడమనే దుర్మార్గమైన సంప్రదాయం పదేండ్ల నుంచే ప్రారంభమైంది. ఆ మధ్య అదానీపై అమెరికాలో కేసు అంశం మీద పార్లమెంట్‌లో బీభత్సం సృష్టించిన రాహుల్, విచిత్రంగా గత కొంతకాలంగా ఆ అంశాన్ని ప్రస్తావించడం మానేశారు. ఈ మధ్య జరిగిన వివిధ ఎన్నికల్లో కూడా ఎక్కడా ఆ అంశాన్ని పెద్దగా లేవనెత్తినట్టు లేదు. అదే సమయంలో కాంగ్రెస్ విధానానికి భిన్నంగా తెలంగాణ, కర్ణాటకలో అదానీ వ్యాపారాలు విస్తరిస్తున్నారు. ఇది దేనికి సూచిక? మనకు తెలియదు. దేశంలో అనేక రాష్ట్రాలున్నాయి. కొన్ని చోట్ల కాంగ్రెస్.. కొన్ని చోట్ల బీజేపీ అధికారంలో ఉన్నాయి. అక్కడ విపక్షంలో అనేక పార్టీలు ఉన్నాయి. సహజంగా విపక్షాలన్నీ కలిసి అధికార పార్టీ మీద పోరాటం చేస్తాయి. అలాగే ఏదైనా ఒక పక్షం మీద సర్కారు దమనకాండకు దిగితే మిగిలిన పక్షాలన్నీ కలిసికట్టుగా వ్యతిరేకిస్తాయి. తెలంగాణలో విచిత్రంగా విపక్ష బీఆర్ఎస్ నాయకులను ప్రభుత్వం వెంటాడి వేధిస్తున్నది. అయినా బీజేపీ ఇదేమని ప్రశ్నించడం లేదు. పైగా ఇంకా అరెస్టు చేయలేదు. జైల్లో పెట్టడం లేదు అంటూ ఆజ్యం పోస్తున్నది. కేంద్ర సంస్థలను కూడా రంగంలోకి దింపుతున్నది. ఇటు ప్రభుత్వం బీజేపీ నాయకుల మీద ఈగ వాలనివ్వడం లేదు. దీనికి తగ్గట్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ ఒక్కటంటే ఒక్క కీలక పోరాటం చేసిన దాఖలాల్లేవు. ఆ మాటకొస్తే గట్టిగా విమర్శించిన సందర్భాలు కూడా లేవు. రెండు పార్టీలు కలిసి బీఆర్ఎస్ మీద చీకటి రాజకీయాలతో విరుచుకుపడుతున్నాయి. నువ్వు ఇటు మొదలు పెట్టు.. నేను అటు అందుకుంటా.. అన్నట్టుంది వ్యవహారం.కాంగ్రెస్ మీద, రేవంత్ మీద రాష్ట్ర బీజేపీకి వల్లమాలిన అభిమానం. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల గడిచీ గడవకముందే 'కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చేయాలని కేసీఆర్ కుట్ర పన్నారని' బండి సంజయ్ కరీంనగర్‌లో ఆరోపించారు. కాంగ్రెస్‌లో కేసీఆర్ కోవర్టులున్నారని ఆందోళన పడ్డారు. అలాంటిదేమన్నా ఉంటే కాంగ్రెస్ ఆందోళన పడాలి. హైరానా పడాలి. కాంతమ్మ నెల తప్పితే కనకమ్మకు నొప్పులొచ్చినట్టు.. మధ్యలో ఈయనకొచ్చిన బాధేమిటో? అర్థం కాదు. ఇంతేకాదు.. రేవంత్ మీద ప్రేమను బీజేపీ నాయకులు ఏనాడూ పెద్దగా దాచుకోలేదు. గత సెప్టెంబర్ 11న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో రేవంత్ మీద తమకు నమ్మకం, గౌరవం ఉన్నాయని బండి సంజయ్ మీడియా ముందే ప్రకటించారు. గతంలో రేవంత్‌ను, ఆయన కార్యకర్తలను కేటీఆర్ వేధించారని బాధపడ్డారు. కేటీఆర్‌ను జైల్లో పెట్టాలని రేవంత్‌ను డిమాండ్ కూడా చేశారు. ఇలా చెప్తూ పోతే ఎన్నో అంశాల్లో ఈ రెండు పార్టీల గొంతు ఒకటే.. రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పాడిన పాట ఒకటే. 'రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారు' అని. సరిగ్గా ఇదే పాటను బీజేపీ కూడా పాడింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత. పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో 'కేసీఆర్ లక్షల కోట్ల అప్పులు చేసి చిప్ప చేతికిచ్చాడు' అనే ఆణిముత్యాన్ని పార్టీ సీనియర్ నేత లక్ష్మణ్ వల్లె వేశారు. ఆరు గ్యారెంటీల బారినుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ పాడుతున్న ఈ పాటనే బీజేపీ ఎత్తుకోవడం వెనుక ఏ లక్ష్యం ఉన్నట్టు? వాస్తవానికి ఏటా బడ్జెట్‌లో ఆస్తులు అప్పుల చిట్టా ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటో ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌కు తెలుసు. అయినా ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. అలాంటపుడు 'ఆచరణ సాధ్యం కాని హామీలు ఎందుకిచ్చారు?' అని కాంగ్రెస్‌ను నిలదీయాల్సిన బీజేపీ, కాంగ్రెస్‌కు వత్తాసు పలికేలా మాట్లాడటం విచిత్రం. 'బీఆర్ఎస్ పనైపోయింది' అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం బీజేపీ ఆరున్నొక్క రాగంతో చేసిన ప్రచారం ఇది. అటూఇటుగా కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ ఖాళీ అవుతుందనే ప్రచారమూ చేసింది. 39 ముక్కలు చేస్తానన్నాడో మంత్రి పుంగవుడు. మరో మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ పని క్లోజ్ అని ప్రకటిస్తే బీజేపీ ఎంపీ రఘునందన్ ఇంకో 15 నెలల్లో బీఆర్ఎస్సే ఉండదన్నారు. కిషన్‌రెడ్డి ఇదే అన్నాడు. అంటే.. ఈ రెండు పార్టీల మైండ్ వేవ్‌లెన్త్ ఒకే దిశగా పయనిస్తున్నాయనేది సుస్పష్టం. ఇక బీఆర్ఎస్ అగ్రనేతలపై కాంగ్రెస్ కేసులు, విచారణలతో వేధిస్తుంటే బీజేపీ వారిని అరెస్టు చేయాలని, జైల్లో పెట్టాలని డిమాండ్ చేస్తుంటుంది. ఈ విషయంలోనూ రెండింటి వేవ్‌లెన్త్ ఒకటే. పైకి మాత్రం ఈ రెండు పార్టీలు ఒకటి బీఆర్ఎస్-బీజేపీ ఒకటే అని ప్రచారం చేస్తే మరో పార్టీ బీఆర్ఎస్-కాంగ్రెస్ ఒకటేనంటూ ప్రచారాలు చేస్తాయి. మూసీ వ్యవహారమే చూడండి రేవంత్ సర్కార్ మూసీ సుందరీకరణ పేరుతో అక్కడ వందల ఇండ్లను కూల్చివేసింది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బీఆర్ఎస్ రాజకీయ పోరాటానికి దిగింది. బీఆర్ఎస్ రాజకీయ గ్రాఫ్ పెరుగుతుందనే సంకేతాలు రాగానే దానికి అడ్డుకట్ట వేయడానికి ఆ వెంటనే బీజేపీ రంగంలోకి దిగి పర్యటనలు, మూసీ నిద్రలు ప్రారంభించింది. అంతేకాదు, అసలు మూసీ బ్యూటిఫికేషన్ పథకం మొదలుపెట్టింది బీఆర్ఎస్సేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. అయితే, బీఆర్ఎస్ తలపెట్టిన పథకం ఏమిటి? రేవంత్ అమలు చేసిన పథకం ఏమిటి? మూసీ పొడవునా ఇండ్లను తొలగించి భారీ నిర్మాణాలు, కార్పొరేట్ కంపెనీల ఏర్పాటు అనేది రేవంత్ పథకమైతే.. మూసీ ప్రక్షాళన, ఇరువైపులా రహదారులు, పార్కులతో సుందరీకరణ అనేది బీఆర్ఎస్ ప్రణాళిక. రెండింటి మధ్య బడ్జెట్ విషయంలో కూడా నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. అయినా అర్జెంటుగా బీఆర్ఎస్ గ్రాఫ్‌ను దెబ్బకొట్టి రేవంత్‌ను కాపాడాలనే తపన బీజేపీలో కనపడింది. ఇక ఫోన్‌ట్యాపింగ్ కేసు విషయంలో కాంగ్రెస్ రోజుకో ఆరోపణ చేస్తూ పోతుంటే బీజేపీ నేతలు అదే రాగంలో సీబీఐ విచారణ జరపాలన్నారు. గవర్నర్, ఈసీ కలుగజేసుకోవాలన్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేయాలని కూడా అన్నారు. అదే పార్టీకి చెందిన రఘునందన్ కేసీఆర్‌ను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నిస్తారు. అంటే సబ్జెక్ట్ ఏదైనా బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టడమే రెండు పార్టీల ఏకైక లక్ష్యమనేది తేలతెల్లం. కృష్ణా జలాల విషయంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ కేంద్రం చేతికి అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వ అసమర్థతను ఎండగట్టింది. ఈ దశలో బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ రంగప్రవేశం చేసి అసలు కృష్ణా జలాల వాటాను ఏపీకి కేసీఆరే తాకట్టు పెట్టారని ఆరోపించారు. అంతేకాదు, ఆ వాటాను కేసీఆర్ వినియోగించకపోవడం వల్ల రాష్ట్రం పూర్తిగా ఎడారిగా మారిందని కూడా అన్నారు. మరి కేసీఆర్ ఏ నీటిని వాటా రాసిచ్చారో.. ఆ నీరు అందక రాష్ట్రంలో ఎక్కడ ఏ మడి ఎండిందో.. ఎక్కడ కొత్తగా ఎడారి పుట్టుకొచ్చిందో ఆయనకే తెలియాలి. ఇంకా విచిత్రమైన విషయం ఏమంటే 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి ప్రకటిస్తే% అదే వేవ్‌లెన్త్‌లో బీఆర్ఎస్ నుంచి 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటిస్తారు. ఇలాంటి ప్రకటన ఇస్తే గిస్తే కాంగ్రెస్ వాళ్లు చేయాలి. ఎందుకంటే ఎమ్మెల్యేలు టచ్‌లో ఉండేది ఆ పార్టీ నాయకులతో కాబట్టి. మరి బీజేపీ నాయకులు ఈ విషయం ప్రకటించడమేమిటి? కాంగ్రెస్‌కు వెళ్లే వాళ్లు ముందుగా బీజేపీ దగ్గర పేరేమన్నా నమోదు చేసుకున్నారా?మనకు తెలియదు. రేవంత్‌ను 'లొట్ట సు సీఎం' అంటే కాంగ్రెసోల్లకంటే బండి సంజయ్‌కే ఎక్కువ కోపం వచ్చింది. సీఎంను పట్టుకొని అలా అన్నందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీకి చెందిన ఇంకో ఎంపీ 'నీ పౌరుషం చచ్చిపోయిందా రేవంత్?' అని రెచ్చగొట్టాడు. 'నిన్ను అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఓటుకు నోటు కేసులో ఆరు నెలలు జైల్లో పెట్టారు' అంటూ గుర్తుచేశారు. 'నువ్వు ఏమి చేయడం లేదు' అంటూ వెక్కిరింతలకు దిగాడు. ఎందుకంత దుగ్ధ? దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ పుట్టిన పార్టీ తెలుగుదేశం. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీతో పోరాడితే ఆ బీజేపీతో కూటమి కట్టి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. ఆ కూటమి ప్రభుత్వానికి చెందిన చంద్రబాబును రేవంత్‌రెడ్డి ఆహ్వానించి ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం పేరుతో ఒక సమావేశం జరిపారు. దేశ రాజకీయాలు దృష్టిలో పెట్టుకున్నా.. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకున్నా బీజేపీ ఒక పార్టీగా దీన్ని సమర్థించకూడదు. కానీ, చిత్రంగా రాష్ట్ర బీజేపీ ఈ సమావేశాన్ని స్వాగతించింది. బండి సంజయ్ ఈ సమావేశాన్ని ప్రస్తుతించారు. పోయిన ఏప్రిల్‌లో రైతులు సాగునీటి సమస్యతో అల్లాడారు. ఈ సమస్యపై పోరాటంలో భాగంగా కేసీఆర్ కరీంనగర్ పర్యటన ప్రకటించారు. వ్యతిరేకిస్తే గిస్తే దాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించాలి. కానీ, చిత్రంగా బండి సంజయ్ ఆ పర్యటనను వ్యతిరేకించారు. కేసీఆర్ కరీంనగర్ పర్యటనకు రావొద్దన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ రైతులను పట్టించుకోనేలేదన్నారు. వాస్తవానికి స్వాతంత్ర్యానంతరం దేశంలో రైతు మాడల్ అమలుచేసిన రాష్ట్రం అంటూ ఏదన్నా ఉందంటే అది ఒక్క తెలంగాణే. కేసీఆర్ పాలన సాగిన పదేండ్లూ రైతులు కుదుటపడ్డారు. ఇటీవలి ఆర్బీఐ నివేదిక కూడా ఆ విషయాన్ని బయటపెట్టింది. గమ్మత్తేమిటంటే ఇక్కడి రైతుబంధును కాపీ కొట్టి కేంద్రం పీఎం కిసాన్ యోజన పథకాన్ని అమలుచేస్తున్నది. అయినా అవేవీ పట్టకుండా సంజయ్ కేసీఆర్ పర్యటన మీద అంతెత్తున ఎగిరారు. సరే.. కేసీఆర్ ఇవేవీ పట్టించుకోకుండా నల్లగొండ, సూర్యాపేట, జనగామల్లో పర్యటనలు జరిపారు. దీనికి ప్రజల్లో మంచి స్పందన లభించింది. ఆ వెంటనే బీజేపీ కూడా రైతు దీక్ష అంటూ రంగంలోకి దిగింది. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో దీక్ష అని ప్రకటించి ఉదయం 10 గంటలకు దీక్ష ప్రారంభించి మధ్యాహ్నం 2 గంటలకు.. అంటే 4 గంటల దీక్షతో సరిపెట్టారు. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన సంఘటన లగచర్ల రైతుల తిరుగుబాటు. ఈ అంశంలో బీజేపీ ప్రభుత్వాన్ని పల్లెత్తి మాట్లాడింది లేదు. రైతులను ఓదార్చి సంఘీభావం చెప్పింది లేదు. రాజకీయ లబ్ధి అనే ఏకైక లక్ష్యంతో పార్టీని కొంతకాలం నిలబెడుతుందేమో గానీ బీజేపీ విపక్షంగా తన బాధ్యతను విస్మరించడాన్ని ప్రజలు సహించరు. ప్రాచీన సాహిత్యంలో పాము,ఎలుక కథ ఒకటుంది. ఓ పాడుబడిన ఇంట్లో ప్రవేశించిన ఎలుక అక్కడ ఓ పెట్టెలో ఏదో ఆహారముందని భ్రమించి కష్టపడి దానికి రంధ్రం చేసి లోనికి ప్రవేశించింది. అందులో ఏముంది? ఎవరో ఓ పామును అక్కడ బంధించి ఉంచారు. చాలా రోజులుగా బయటకువెళ్లే మార్గం లేక, ఆహారం లేక చచ్చే స్థితిలో ఉన్న సదరు పాముబీ రంధ్రం ద్వారా లోనికి వచ్చిన ఎలుకను తినేసి ఆ ఎలుక చేసిన రంధ్రం నుంచి హాయిగా బయటకు వెళ్లి పోయింది. ఇందులో ఎలుక ఎవరో.. పాము ఎవరో చెప్పనవసరం లేదు!! రేవంత్‌ను 'లొట్ట సు సీఎం' అంటే కాంగ్రెసోల్లకంటే బండి సంజయ్‌కే ఎక్కువ కోపం వచ్చింది. సీఎంను పట్టుకొని అలా అన్నందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీకి చెందిన ఇంకో ఎంపీ 'నీ పౌరుషం చచ్చిపోయిందా రేవంత్?' అని రెచ్చగొట్టాడు. 'నిన్ను అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఓటుకు నోటు కేసులో ఆరు నెలలు జైల్లో పెట్టారు' అంటూ గుర్తుచేశారు. 'నువ్వు ఏమి చేయడం లేదు' అంటూ వెక్కిరింతలకు దిగాడు. ఎందుకంత దుగ్ధ?

# దేశం గుర్తించని హీరో రిచారియా



డాక్టర్ రాధేలాల్ హరేలాల్ రిచారియా.. చాలామందికి పరిచయం లేని పేరిది. దేశీయ విత్తన వారసత్వానికి దృఢమైన రక్షకుడిగా నిలబడిన ఆయన ఇప్పటికీ అగ్రికల్చర్ యూనివర్సిటీలు, ఆ రంగంలోని శాస్త్రవేత్తలకు అపరిచితుడే. వివిధ పంటలపై ముఖ్యంగా వరిపై విస్తృత పరిశోధనలు చేసిన రిచారియా గురించి ఏ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పాఠ్యాంశంలోనూ ఆయన కనిపించకపోవడం విషాదం. రిచారియా 1990లో మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ జిల్లా, నందన్‌వర గ్రామంలో జన్మించారు. తండ్రి స్థానిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా, పోస్ట్‌మాస్టర్‌గానూ పనిచేశారు. తండ్రితో కలిసి పొలానికి వెళ్లినప్పుడే ఆయనకు వ్యవసాయం ఒంటబట్టింది. తమకున్న చిన్న కమతంలోనే వివిధ రకాల కూరగాయలపై ప్రయోగాలు చేసేవారు. పొరుగునే ఉన్న గిరిజన గ్రామాల్లో అరుదైన వ్యవసాయ మొక్కలు గుర్తించేవారు. నాగ్‌పూర్‌లో బాటనీలో ఎంఎస్సీ పూర్తిచేశాక ఇంగ్లండ్‌లో పీహెచ్‌డీ చేయాలని అనుకునేవారు. పరిశోధనలు రైతులకు ఉపయోగపడితేనే అవి విజయం సాధించినట్టు అని చెప్పే కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని ప్రొఫెసర్ పీఎస్ హడ్సన్‌ను కలవాలని కలలు కనేవారు. 1931లో నాగ్‌పూర్‌లోని ఓ కంపెనీలో ఆయిల్‌సీడ్ నిపుణుడిగా ప్రారంభమైన ఆయన జీవితంలో ఎన్నో ప్రయోగాలకు బీజం పడింది అక్కడే. 1942లో మహాత్మాగాంధీని సైతం ఆశ్చర్యపరుస్తూ అవిసె గింజల కాండాల నుంచి మొత్తని నారను తీయడంలో రిచారియా విజయం సాధించారు. ఆ సమయంలో ఆయన బీహార్‌లోని సబౌర్ అగ్రికల్చర్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌తో కలిసి పనిచేస్తూ ఈ విజయం సాధించారు. అప్పట్లో మన దేశం విదేశాల నుంచి నారను దిగుమతి చేసుకునేది. రిచారియా ప్రయోగం తర్వాత నారను దిగుమతి చేసుకోవడం మాని ఇక్కడే తయారుచేసుకోవాలని బీహార్ చరఖా సంఘాన్ని గాంధీ కోరారు. 1959 నుంచి 1966 వరకు కటక్‌లోని సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ) డైరెక్టర్‌గా, 1971 నుంచి 1978 వరకు మధ్యప్రదేశ్ వరి పరిశోధనా సంస్థ (ఎంపీఆర్ఆర్ఐ) డైరెక్టర్‌గా రిచారియా పనిచేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగానూ వ్యవహరించారు. కటక్‌లో పనిచేస్తున్నప్పుడు తెగుళ్ల నిరోధకతను కలిగే జపోనికా సంప్రదాయ వరి ట్రైచుంగ్ నేటివ్ వన్ (టీఎన్ఐ) నుంచి కొన్ని రకాల వంగడాలను ఎంచుకుని పరిశోధనలు చేశారు. 1942లో వరి క్లోనింగ్‌పైనా దృష్టిసారించారు. ఇది దిగుబడిని అసాధారణంగా పెంచడమే కాకుండా విత్తనాలను ఆదా చేసింది. సాధారణ మార్పిడి మొక్కలతో పోల్చినప్పుడు దిగుబడిలో 17 నుంచి 61 శాతం పెరుగుల కనిపించింది. అంతేకాదు, ఇవి తెగుళ్లు, వ్యాధుల నుంచి తమను తాము రక్షించుకోగలవు కూడా. 1962లో రిచారియా పరిశోధన వ్యాసం ప్రముఖ సైన్స్ జర్నల్ 'నేచర్'లో ప్రచురితమైంది. ఆ తర్వాత అది 1963లో అంతర్జాతీయ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఆర్ఆర్ఐ)కి ప్రమోట్ అయింది. సీఆర్ఆర్ఐ ప్రపంచంలోనే అత్యుత్తమ వరి పరిశోధన కేంద్రం అవుతుందని రిచారియా విశ్వసించేవారు. అయితే, అంతర్జాతీయ సమాజం మాత్రం జపోనికా క్రాసెస్‌పైనే సీఆర్ఆర్ఐ పనిచేయాలని ఒత్తిడి తీసుకురావడంతో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. జపోనికా వంగడాల్లో భారత్‌కు తెలియని టుంగ్రో వైరస్ వంటి తెగుళ్లు ఉన్నాయని, జపోనికా వరి భారత్‌లోకి ప్రవేశిస్తే దేశం మొత్తం ఈ తెగుళ్లు విస్తరిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఊహించినట్టే ఇప్పుడు అదే జరుగుతున్నది. వ్యవసాయ రంగంలో అనేక పరిశోధనలతో దేశంలోనే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తగా గుర్తింపు తెచ్చుకున్న రిచారియాను సీఆర్ఆర్ఐ డైరెక్టర్ పదవి నుంచి ప్రభుత్వం తొలగించి అవమానించారు. ఆయన అధికారిక నివాసానికి నీటి, విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. దీంతో ఆయన ఒరిస్సా హైకోర్టుకెళ్లి విజయం సాధించారు. కోర్టు తీర్పుతో ఆయన కార్యాలయానికి వెళ్తే తాళం వేసి కనిపించింది. అందులోని ఆయన రీసెర్చ్ పేపర్లను అధికారులు తీసుకెళ్లినట్టు గుర్తించారు. 1971లో రాయ్‌పూర్‌లోని మధ్యప్రదేశ్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎంపీఆర్ఆర్ఐ)లో డైరెక్టర్‌గా చేరారు రిచారియా. మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి అగ్రికల్చర్ కన్సల్టెంట్‌గానూ పనిచేశారు. 1976లో మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ప్రపంచబ్యాంకు రూ. 4 లక్షల రుణం ఇచ్చి ఎంపీఆర్ఆర్ఐని జబల్‌పూర్‌లోని జవహర్‌లాల్ కృషి విద్యాలయలో విలీనం చేయాలని కోరింది. ఇది ఆశాజనకమైన, అధిక దిగుబడినిచ్చే దేశీయ రకాలను ప్రాచుర్యంలోకి తేవాలన్న రిచారియా ప్రయత్నానికి గండికొట్టింది. 1971-1976 మధ్య రిచారియా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 17 వేల రకాల దేశీయ వరిని సేకరించారు. 967 రకాలను ట్రయల్స్ కోసం 17 జిల్లాలకు పంపించారు. వీటిలో స్వల్ప కాలంలో చేతికి వచ్చే అరోమాటిక్ రైస్, కోర్స్, ఫైన్ వంటి 237 రకాలు వంగడాలు కూడా ఉన్నాయి. సబౌర్‌లోని బీహార్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉన్నప్పుడు 'రాటూనింగ్' అనే వరి రకాన్ని గుర్తించారు. రాటూనింగ్ అనేది ఒక వ్యవసాయ పద్ధతి. కోత తర్వాత మొక్క పైభాగాన్ని కత్తిరించడం ద్వారా కొత్త పెరుగుదలకు ఇది బాటలు వస్తుంది. అలాగే, 44 క్లస్టర్ వరి రకాలను సేకరించారు. వీటిని ఇతర బియ్యంతో సులభంగా సంక్రమణం చేయవచ్చు. క్యాన్సర్ నివారణ మూలకాలతో కూడిన 22 రకాల పర్పుల్ లీఫ్ వరి రకాలను కూడా రిచారియా గుర్తించారు. దేశంలో వరి ఉత్పత్తిని పెంచాలని 1983లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ రిచారియాను కోరారు. 1996లో ఆయన చనిపోయే వరకు 2 వేల సంప్రదాయ వరి రకాలపై పనిచేశారు. ఇంత చేసినా ఆయన కెరీర్‌పై సైన్స్ పాలిటిక్స్ తీవ్ర ప్రభావం చూపించాయని చాలామంది నమ్ముతారు. ఇప్పటికీ ఆయన వేల రకాల దేశీయ వరి వంగడాల్లో బతికే ఉన్నారు. దేశంలో పలు చోట్ల అవి ఇంకా ప్రజల ఆకలి తీరుస్తూనే ఉన్నాయి.

## రోజూ ఇలా చేయండి చాలు మీ కిడ్నీలు సేఫ్‌గా ఉంటాయి


మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఒకటి. కిడ్నీలు నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. ఇవి మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపుతూనే ఉంటాయి. ఈ క్రమంలో మనం నిద్రపోయినా కూడా కిడ్నీలు పనిచేస్తూనే ఉంటాయి. అందుకనే ఉదయం నిద్ర లేవగానే మనం మల మూత్రాలను విసర్జించాల్సి వస్తుంది. అయితే ప్రస్తుత తరుణంలో మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఇతర కారణాల వల్ల చాలా మందికి కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా చాలా మందికి కిడ్నీలు పాడవడమో లేదా కిడ్నీ స్టోన్స్ రావడమో జరుగుతోంది. అయితే రోజూ ఉదయం పలు జాగ్రత్తలను పాటిస్తే చాలు.. దాంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఉదయం కొన్ని అలవాట్లను పాటిస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక ఆ అలవాట్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీళ్లు..**

రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది బెడ్ టీ లేదా కాఫీ తాగుతారు. ఇలా తాగడం మంచిది కాదు. దీంతో శరీరంపై భారం పడుతుంది. ముఖ్యంగా కిడ్నీలపై ఒత్తిడి పడుతుంది. అలా కాకుండా ఈ పానీయాలకు బదులుగా గోరు వెచ్చని నీటిని ఒక లీటర్ మోతాదులో తాగాలి. దీంతో కిడ్నీల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలపై భారం పడకుండా ఉంటుంది. రోజంతా కిడ్నీలు ఆరోగ్యంగా, చురుగ్గా పనిచేస్తాయి. వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపిస్తాయి. అదేవిధంగా రోజూ వ్యాయామం చేయడం వల్ల కూడా శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాల్సి ఉంటుంది. కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ అయినా చేయాలి. దీంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఆహారం..**

కిడ్నీలకు మేలు చేసే ఆహారాలను తినడం వల్ల కూడా కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. ముఖ్యంగా బెర్రీలు, ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్ వంటి వాటిని ఉదయం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కిడ్నీల పనితీరును మెరుగు పరుస్తాయి. కిడ్నీల వాపులు తగ్గేలా చేస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. ఇవి కిడ్నీలలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోయేలా చేస్తాయి. దీంతో కిడ్నీలకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.



**హెర్బల్ టీలు..**

హెర్బల్ టీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. హెర్బల్ టీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు పోయేలా చేస్తాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. ఫలితంగా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. షుగర్ ఎక్కువగా ఉండే కిడ్నీలపై భారం పడుతుంది. పదే పదే మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. దీంతో కిడ్నీలు ఎక్కువగా పనిచేస్తాయి. దీర్ఘకాలంలో ఇలా జరిగితే కిడ్నీలు ఫెయిల్ అవుతాయి. కనుక షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలి. ఇలా కొన్ని చిట్కాలను, జాగ్రత్తలను పాటిస్తే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీల పనితీరు మెరుగు పడడమే కాక, కిడ్నీ స్టోన్లు కూడా రాకుండా అడ్డుకోవచ్చు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను చట్టం?



నరేంద్ర మోదీ సర్కార్ మరో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టబోతున్నదా.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఆరు దశాబ్దాల క్రితం రూపొందించిన ఆదాయపు పన్ను చట్టాన్ని మార్చే దిశగా చర్యలకు ఉపక్రమించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌లో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టేయోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తున్నది. రెండో విడత సమావేశాల్లో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈసారి బడ్జెట్ సెషన్‌లో కొత్త ఆదాయపు పన్నుకు సంబంధించి బిల్లును ప్రవేశపెడుతాం. ఇది పూర్తిగా కొత్త చట్టం. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించేయోచన లేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి ముసాయిదాను న్యాయమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని అధికారులు వెల్లడించారు. ఈ నూతన ఆదాయ పన్ను చట్టం, 1961ని గడిచిన ఆరు నెలలుగా సమీక్షించి చివరకు పాత చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ, నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నారు. ఈ చట్టం ప్రకారం పేజీలను 60 శాతం తగ్గనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను సార్వత్రిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోతున్నారు. ఇందుకు సంబంధించి 6,500 మంది సూచనలు ఆధారంగా ఈ నూతన చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు.

# ఈపీఎఫ్ సేవలు సరళతరం

## ఇక సులభంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను సవరించుకునే అవకాశం



పీఎఫ్ చందాదారులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్‌వో శుభవార్తను అందించింది. పీఎఫ్ చందాదారులు తమ పేర్లను, పుట్టిన తేదీ తదితర వివరాలను మార్చుకోవడాన్ని మరింత సులభతరం చేసింది. ఇకపై యజమాని, ఈపీఎఫ్‌వో ఆమోదం అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో సులువుగా మార్చుకునే వీలు కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసిన ఈపీఎఫ్ ఖాతాలను యజమాని జోక్యం లేకుండానే ట్రాన్స్‌పర్ చేసుకునే మరో సదుపాయాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన సేవలను కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రారంభించారు. ఈపీఎఫ్‌వో చందాదారులకు సంబంధించి వ్యక్తిగత వివరాలు పేరు, పుట్టిన తేదీ, తండ్రి/తల్లి పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగంలో చేరిన తేదీ, ఉద్యోగం వీడిన తేదీ వంటి వివరాలు ఇక నుంచి సులభంగా మార్చుకోవచ్చును. 2017 అక్టోబర్ 1 తర్వాత జారీ అయిన ఈపీఎఫ్‌వో చందాదారులు ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించుకోవచ్చును. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు. అలాగే అంతకుముందు ఉన్న చందాదారులు ఈపీఎఫ్ ఆమోదం అవసరం లేకుండానే యాజమాన్యమే అవసరమైన మార్పులు చేసుకునే పెసులుబాటు ఉన్నది. ఇందుకు అవసరమైన డాక్యుమెంట్లను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఈపీఎఫ్‌వో చందాదారుల్లో 27 శాతం మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని సులభతరంగా వ్యక్తిగత వివరాలు సవరించుకోవాలనే ఉద్దేశంతో ఈ నూతన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మాండవీయా తెలిపారు. ఉద్యోగులు తమ పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ సమయంలోనూ ఈపీఎఫ్‌లో మార్పులు చేయడానికి ఆఫీసుల చుట్టు తిరగాల్సి వస్తున్నదని, ఈ భారం నుంచి తగ్గించాలని వచ్చిన విజ్ఞప్తులతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. మరోవైపు, ఆధార్‌తో లింక్ చేయని పీఎఫ్ ఖాతాల్లో మార్పులు చేయాలంటే డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షలకు పైగా రిక్వెస్ట్‌లు వచ్చాయని, వీటిలో 40 శాతం సమస్యలను ఐదు రోజుల్లో పరిశీలించగా, 47 శాతం రిక్వెస్ట్‌లు 10 రోజుల్లో పూర్తైనట్లు తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో 45 శాతం మందికి తక్షణమే ఊరట లభించనుండగా, మరో 50 శాతం కరెక్షన్లు యజమాని దగ్గర పరిష్కారం కానున్నాయి.

# కొటక్ బ్యాంక్ లాభం 4,701 కోట్లు



ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సేవల సంస్థ కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,701 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,265 కోట్ల లాభంతో పోలిస్తే 10.22 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.14,096 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు చేరుకున్నట్లు, అలాగే నిర్వహణ ఖర్చులు కూడా రూ.9,530 కోట్ల నుంచి రూ.10,869 కోట్లకు ఎగబాకాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ స్వల్పంగా పెరిగి 1.49 శాతం నుంచి 1.50 శాతానికి చేరుకున్నాయి. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.794 కోట్ల నిధులను వెచ్చించింది. క్రితం ఏడాది కేటాయించిన రూ.660 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగాయి.

# ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్



ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్ అందుబాటులోకి రాబోతున్నది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టీవీఎస్..జూపిటర్ సీఎన్‌జీ మాడల్‌ను ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించింది. జూపిటర్ 125 సీఎన్‌జీ పేరుతో పిలవబడే ఈ స్కూటర్ కిలో సీఎన్‌జీకి 84 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. సీఎన్‌జీ ట్యాంక్‌తోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఈ స్కూటర్‌ను తీర్చిదిద్దింది. 124.8 సీసీ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్లు వేగంతో దూసుకుపోనున్నది.

# రూపాయి పతనం ఆగేదెక్కడ..?



రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించడం ఆర్థిక వ్యవస్థపై విస్తృతమైన ప్రభావాన్ని చూపుతున్నది. 2025, జనవరి 13న రూపాయి విలువ 86.62గా నమోదు కావడం రెండేండ్ల అత్యల్ప స్థాయిని సూచిస్తున్నది. ఈ పరిస్థితి రూపాయి బలహీనతను, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పులను ప్రతిబింబిస్తున్నది. అమెరికా ఆర్థిక వ్యూహాలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు ప్రభావంతో డాలర్ బలపడింది. డాలర్ ఇండెక్స్ 110 స్థాయిని దాటింది. అమెరికా ఎన్నికల అనంతరం డాలర్ డిమాండ్ పెరగడం రూపాయి పతనానికి కారణమైంది. ముడి చమురు ధరల పెరుగుదల మరో కారణంగా చూడవచ్చు. బ్రెంట్ క్రూడాయిల్ ధర 80 డాలర్లకు చేరడం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నది. ఫలితంగా భారత్ వంటి చమురు దిగుమతిదారులపై అధిక భారం పడుతున్నది. భారత మార్కెట్లలో నెగెటివ్ సెంటిమెంట్ పెరగడంతో విదేశీ పెట్టుబడులు తగ్గడం కూడా రూపాయి పతనానికి మరో కారణం అనుకోవచ్చు. రూపాయి పతనంతో సామాన్య ప్రజలపై భారం పడుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నది. దిగుమతులతో సంబంధమున్న వస్తువుల ధరలు అధికమవుతాయి. విదేశీ విద్య భారంగా మారుతుంది. ఎగుమతులపై రూపాయి పతనం ప్రభావం చూపుతుంది. ఎగుమతులకు కొంతకాలం మద్దతు అందించినా, దీర్ఘకాలంలో దిగుమతుల వ్యయాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవడం అవసరం. రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతాయి. పరిశ్రమలపై ప్రభావం చూపుతుంది. చమురు ఆధారిత పరిశ్రమలు, దిగుమతి వ్యాపార సంస్థలు నష్టాల బారినపడే అవకాశం ఉంటుంది. రూపాయి విలువ స్థిరీకరణ కోసం ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాలి. వడ్డీ రేట్లను సర్దుబాటు చేయడం ద్వారా ద్రవ్యోల్బణ నియంత్రణ చేపట్టాలి. భారతీయ ఉత్పత్తుల పోటీదనాన్ని పెంచేందుకు విధానాలు అమలు చేయడం, కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించడం, ఎగుమతులకు ప్రోత్సాహం అందించడం వంటి చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తాయి. అవసరమైన వస్తువుల స్థానిక ఉత్పత్తిని పెంచడం, దిగుమతులను తగ్గించడం, స్వదేశీ చమురు, గ్యాస్ వనరుల శోధన, వాడకం పెంపు వంటి చర్యలు చేపట్టడం వలన రూపాయి పతనాన్ని నిలువరించవచ్చు . మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో స్వదేశీ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పతనాన్ని అడ్డుకోవచ్చు. రూపాయి పతనం భారత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, సమర్థమైన వ్యూహాలను అమలు చేయడం ద్వారా దీన్ని అదుపులోకి తేవడం సాధ్యమే. సత్వర చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపాయి విలువను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. భారత ప్రభుత్వం, ఆర్బీఐ కలిసి సమన్వయంతో చర్యలు తీసుకుంటే, రూపాయి పతనాన్ని ఆపొచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చు.


# ప్రమాదంలో ప్రభుత్వ బ్యాంకులు



ప్రభుత్వ బ్యాంకులు ప్రమాదంలో పడ్డాయి. రాష్ట్రాలను, ఆయా శాఖల నిపుణులను, పార్లమెంటరీ చర్చలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నది నిజం. ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నా తొలుత పెద్ద నోట్లను రద్దుచేశారు. దీనివల్ల ఏ లక్ష్యమూ నెరవేరకపోగా, సన్న, చిన్న వ్యాపారులు, రైతులు, కూలీలు దారుణంగా నష్టపోయారు. దేశ ఆర్థికవ్యవస్థ కుంగిపోయింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టాయి. దేశ ఆహార భద్రతకు ప్రమాదమని, రైతులు, వ్యవసాయ నిపుణులు, ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా పార్లమెంటులో చర్చకు పెట్టకుండానే కేంద్ర ప్రభుత్వం అప్పట్లో వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. వందలమంది అన్నదాతలు చనిపోయాక కానీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. ఆర్థిక అసమానతలకు, సంపద కేంద్రీకరణకు, కార్పొరేట్ల గుత్తాధిపత్యానికి దారి తీస్తుందని నిపుణులు నెత్తీనోరు బాదుకున్నా ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలకు, లీజులకు కేంద్రం గేట్లు తెరిచింది. దేశ ఆర్థిక వ్యవస్థకే పెను ప్రమాదమని ప్రపంచబ్యాంకు, భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) హెచ్చరిస్తున్నా బ్యాంకుల ప్రైవేటీకరణకు పూనుకొన్నది. స్టేట్‌బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లను మాత్రం (ప్రస్తుతానికి) ఉంచి మిగిలిన ప్రభుత్వ బ్యాంకులన్నింటినీ కార్పొరేట్లకు అప్పగించబోతున్నది. ఇది దేశానికి దురదృష్టకరం. ఆర్థిక సంక్షోభాల బారిన దేశం పడకుండా బ్యాంకులు ఎన్నోసార్లు కాపాడాయి. 1990 నాటి ఆసియా సంక్షోభం, 1990-2000 నాటి లాటిన్ అమెరికా, జపాన్ సంక్షోభాల నుంచి ఆయా దేశాలను కాపాడింది బ్యాంకులే. ప్రపంచబ్యాంకు నివేదిక 2013 ప్రకారం 2007-08 నాటి ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడంలో భారతదేశం, చైనా ప్రభుత్వ బ్యాంకులు గణనీయమైన కృషి చేశాయి. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా వ్యవసాయంతోపాటు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు గణనీయంగా నిధులు అందించాయి. నాడు ప్రభుత్వ బ్యాంకులన్నీ 100 శాతం లక్ష్యాలను నెరవేర్చడం వాటి ఘన విజయమే. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడిన ప్రభుత్వ బ్యాంకులను ఆదర్శంగా తీసుకుని అమెరికా సహా పలు దేశాలు తమ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను గణనీయంగా పెంచుకున్నాయి. 1947 నుంచి 1969 వరకు అప్పటి ప్రైవేటు బ్యాంకులు అన్నదాతలకు అందించిన రుణం కేవలం రూ.100 కోట్లు. బ్యాంకుల జాతీయాకరణ తర్వాత 1969 నుంచి 2020 వరకు వ్యవసాయానికి బ్యాంకులు అందించిన రుణం రూ. 15 లక్షల కోట్లు. నగరాలు, పట్టణాల్లో మాత్రమే ప్రైవేటు బ్యాంకులు సేవలు అందిస్తే, బస్సు కూడా తిరగని మారుమూల పల్లెల్లోనూ ప్రభుత్వ బ్యాంకులు శాఖలు తెరిచి రైతులు, వ్యాపారులకు రుణాలు అందిస్తూ గ్రామీణుల ప్రగతికి బాటలు వేస్తున్నాయి. అంతెందుకు, ప్రభుత్వం గర్వంగా చెప్పుకొనే జనధన్ ఖాతాల్లో 97 శాతం ప్రభుత్వ బ్యాంకుల్లో ఉన్నవే. ప్రపంచంలోని టాప్‌టెన్ కుబేరుల్లో ఐదుగురు భారతీయులే ఉన్నారు. కానీ వాళ్లలో ఒక్కరి డిపాజిట్లు కూడా ప్రభుత్వ బ్యాంకుల్లో లేవన్నది నిజం. ప్రస్తుతం ప్రభుత్వ బ్యాంకుల్లో ఉన్న రూ.45 లక్షల కోట్ల డిపాజిట్లన్నీ సామాన్య ప్రజలవే. అలాంటి సామాన్యుల డిపాజిట్లకు భద్రత కల్పించే ఎఫ్ఆర్‌డీఐ చట్టాన్ని సడలించి ఆ సొమ్మును కూడా కార్పొరేట్ల రుణమాఫీకి తరలించేందుకు కేంద్రం యత్నించింది. అయితే, పెల్లుబికిన ప్రజా వ్యతిరేకతతో ఆ తర్వాత వెనుకడుగు వేసింది. రిజర్వు బ్యాంక్ ఏర్పడిన తర్వాతి నుంచి 1969 వరకు 1500కుపైగా ప్రైవేటు బ్యాంకులు మూతపడ్డాయి. ఇటీవలి కాలంలో గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, లక్ష్మీ విలాస్ వంటి బ్యాంకులు చేతులెత్తేశాయి. దీంతో డిపాజిటర్లు దారుణంగా నష్టపోయారు. అదే సమయంలో ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. 2009-10 నుంచి 2019-20 మధ్య ప్రభుత్వ బ్యాంకులు రూ. 14,53,341 కోట్లు ఆర్జించాయి. ఇలా లాభాల్లో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరిస్తే కార్పొరేట్లకే లాభం తప్ప దేశానికి ఒరిగేదేమీ ఉండదు. ప్రభుత్వ బ్యాంకుల్లోని మొండి బకాయిలన్నీ కార్పొరేట్ సంస్థలవే కావడం గమనార్హం. ప్రభుత్వ పెద్దల సిఫారసుతో రుణాలు పొంది బ్యాంకులకు వేలకోట్లు ఎగనామం పెట్టింది ఇవే. ఇలాంటి ఎగవేతదారులకే కేంద్రం రూ. 7.89 లక్షల కోట్లు మాఫీ చేసింది. నిజానికి పెద్ద బ్యాంకులతోనే దేశానికి అసలు ముప్పు పొంచి ఉన్నది. చిన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి పెద్ద బ్యాంకులను చేయాలనుకుంటున్న కేంద్రం ఈ విషయమై ఆలోచించాలి. దీనివల్ల వేలమంది ఉద్యోగాలు కోల్పోతారు. దీనివల్ల మరో ముప్పు ఏంటంటే.. ఎంతపెద్ద బ్యాంకు కుప్పకూలితే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అంత భారీగా నష్టపోతుందని ఆర్థికరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2007-08లో అమెరికా, యూరప్ దేశాల్లోని అతిపెద్ద బ్యాంకులు కుప్పకూలడం వల్లే ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలైనట్టు ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చెప్పారు. పారిశ్రామికవేత్తలకు బ్యాంకు లు పెట్టుకునేందుకు లైసెన్సులు ఇస్తామని ఆర్బీఐ-ఐడబ్ల్యూజీ కమిటీ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని కమిటీలోని 9/10 మంది వ్యతిరేకించినా కేంద్రం పట్టించుకోలేదు. బ్యాంకింగ్ రంగం పారిశ్రామికవేత్తల వశమైతే అది దేశానికే పెను ప్రమాదమన్న వాస్తవాన్ని గుర్తించాలి. అప్పట్లో ఇలాంటి చర్చే అమెరికాలోనూ జరిగినా ఆ తర్వాత వాస్తవాన్ని గుర్తించి ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. 1930 నుంచి 30 ఏండ్లపాటు విజయవంతంగా పనిచేస్తున్న ప్రభుత్వ బ్యాంకును 1968లో అమెరికా ప్రైవేటీకరించింది. ఈ బ్యాంకుతోపాటు మరో ప్రైవేటు బ్యాంకు కుప్పకూలడం వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థ అప్పట్లో అంతగా కుదేలైంది. ఈ రెండు బ్యాంకుల నిర్వాకం వల్ల 5.4 ట్రిలియన్ డాలర్లను అమెరికన్లు కోల్పోయారు. ఈ బ్యాంకులను తిరిగి గాడినపెట్టేందుకు రెండుసార్లు బెయిలవుట్ ప్రకటించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గత్యంతరం లేక తిరిగి వాటిని జాతీయం చేసింది. కాబట్టి ఇవన్నీ చూసైనా ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను కేంద్రం ఉపసంహరించుకోవాలి.

# రెండోరోజూ అదే జోష్ ఆటో ఎక్స్‌పోలో కొనసాగుతున్నఈవీల జోరు






దేశీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీల జోరు కొనసాగుతున్నది. వరుసగా రెండో రోజు శనివారం కూడా ప్రధాన ఆటోమొబైల్ సంస్థలతోపాటు చిన్న స్థాయి సంస్థలు కూడా పలు ఈవీలను ప్రదర్శించాయి. ఈసారి జరుగుతున్న ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాయి కంపెనీలు. సోలార్‌తో నడిచే ఈవీతోపాటు ప్రీమియం ఈవీ కార్లు, కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, స్కూటర్లు, చిన్న స్థాయి కమర్షియల్ వాహనాలతో ఆటోమొబైల్ ఎగ్జిబిషన్ కళకళలాడింది.

### సోలార్‌తో నడిచే ఈవీ

ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది వావే మొబిలిటీ. ఈవా పేరుతో విడుదల చేసిన ఈ కారు రూ.3.25 లక్షలు మొదలుకొని రూ.6 లక్షల గరిష్ఠ ధరతో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో విలాస్ దేశ్‌పాండే మాట్లాడుతూ..సోలార్‌తో నడిచే ఈ వాహనానికి దేశీయంగా డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు, వచ్చే ఏడాది మధ్య నుంచి కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ వాహనాన్ని బుకింగ్ చేసుకున్న కస్టమర్లు ఇంచుమించు రెండేండ్లు వేచిచూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వాహనాలు కేవలం పుణె, బెంగళూరు నగరాల్లో మాత్రమే విక్రయించనున్నట్లు చెప్పారు. మూడు రకాల్లో నివా, స్టెల్లా, వెగా పేర్లతో లభించనున్న ఈ కారు ఈ నెల చివరి నుంచి ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

### విన్‌ఫాస్ట్ ప్రీమియం ఈవీ కార్లు

వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆటో..దేశీయ మార్కెట్లోకి రెండు ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న వీఎఫ్ 7, వీఎఫ్ 6 మాడళ్లు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్లను తయారు చేయడానికి తమిళనాడులో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సీఈవో ఫామ్ సన్హా చౌ తెలిపారు. ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్న ఈ ప్లాంట్‌తోపాటు కార్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

### మోంత్రా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు

దేశీయ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ చిన్న కమర్షియల్ వాహనాలతోపాటు మూడు చక్రాల వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది మోంత్రా ఎలక్ట్రిక్. 3.5 టన్నుల సరుకును తీసుకెళ్లే ఈ ఎవియేటర్ కమర్షియల్ వాహనాన్ని ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించింది. కేవలం 15 నిమిషాల్లోనే పూర్తిగా రీచార్జికానున్న ఈ మూడు చక్రాల వాహనం వ్యక్తిగత వ్యవస్థాపకులకోసం తీర్చిదిద్దినట్లు వెల్లడించింది.

### న్యూమరస్ ఈ-స్కూటర్

బెంగళూరుకు చెందిన ఈవీ స్కూటర్ల తయారీ సంస్థ న్యూమరస్ మోటర్స్..దేశీయ మార్కెట్లోకి రూ.1.09 లక్షల విలువైన ఈ-స్కూటర్ డిప్లాస్ మ్యాక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సింగిల్ చార్జింగ్‌తో 140 కిలోమీటర్లు ప్రయాణించే ఈ స్కూటర్ గంటకు 63 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. 3 నుంచి 4 గంటలలోపే బ్యాటరీ పూర్తిస్థాయిలో రీచార్జికానున్నది. ప్రస్తుతం 14 నగరాల్లో మాత్రమే వాహనాలను విక్రయిస్తుండగా, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి వీటి సంఖ్యను 170కి పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

### ఎకా ఎలక్ట్రిక్ ట్రక్కు

విద్యుత్‌తో నడిచే కమర్షియల్ వాహన తయారీ సంస్థ ఎకా మొబిలిటీ..తాజాగా ఎలక్ట్రిక్ ట్రక్కు, ఆరుగురు కూర్చోవడానికి వీలుండే రవాణా వాహనాన్ని సైతం ఆవిష్కరించింది. ఎకా 55టీ పేరుతో పిలిచే ఈ ఎలక్ట్రిక్ హెవీ-డ్యూటీ ట్రక్కు సింగిల్ చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు, 43 వేల కిలోల లోడ్ కెపాసిటీ, ఫాస్ట్-చార్జింగ్ సదుపాయంతో తయారు చేసింది. దేశీయ ఆటోమొబైల్ రంగంపై తమకున్న కమిట్‌మెంట్‌కు ఈ నూతన వాహనాలు నిదర్శనమని, తాజాగా ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# ‘నామినీలు తప్పనిసరి’




బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం ‘1600ఎక్స్ఎక్స్’ ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.

# విప్రోలో 12 వేల ఉద్యోగాలు

దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ విప్రో భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకోవడానికి సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 10-12 వేల మంది ఫ్రెషర్లను రిక్రూట్ చేసుకోనున్నట్లు ప్రకటించింది. గడిచిన రెండు త్రైమాసికాలుగా భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థ..మూడో త్రైమాసికంలో 1,157 మంది సిబ్బంది తగ్గారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,32,732కి పరిమితమైనట్లు ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి త్రైమాసికంలో 2,500-3,000 మంది ఫ్రెషర్లు ఆన్‌బోర్డ్‌లో ఉంటున్నారని కంపెనీ మానవ వనరుల ప్రతినిధి సౌరభ్ గోవిల్ తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,354 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 24.4 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం స్వల్పంగా పెరిగి రూ.22,319 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది.

## మార్కెట్లోకి హీరో ఎక్స్‌పల్స్ 210.. రూ.1.75లక్షలు..!



ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో శుక్రవారం తన హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్‌ని ఆవిష్కరించింది. దీని ధర రూ.1,75,800 పలుకుతుంది. ఎక్స్‌పల్స్200 మోటార్ బైక్ స్థానే ఎక్స్‌పల్స్ 210 మోటారు సైకిల్‌ను ఆవిష్కరిస్తున్నారని భావిస్తున్నారు. తొలిసారి గతేడాది ఈఐసీఎంఏ-2024లో ఈ మోటార్ సైకిల్ ఆవిష్కరించారు. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ న్యూ210సీసీ, లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఇది గరిష్టంగా 24.6బీహెచ్‌పీ విద్యుత్, 20.7ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తోంది. జాతీయ రహదారులు, నగరాల్లో ఈ మోటారు సైకిల్ బాగా పని చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ మోటార్ సైకిల్‌కంటే స్మూత్‌నెస్, ఫిట్‌నెస్‌తో ఉంటుంది. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ సర్క్యులర్ ఎల్ఈడీ యూనిట్, ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లు, న్యూ ట్రాన్స్‌పరెంట్ విజర్, డ్యుయల్ స్పోర్ట్ డిజైన్, బీక్ లైక్ ఫ్రంట్ గార్డ్, ఫ్లాట్ సీట్, నకిల్ గార్డ్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. టర్న్ బై టర్న్ నేవిగేషన్, కాల్ అలర్ట్స్ నోటిఫికేషన్ల కోసం స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతోపాటు 4.2 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, ఎల్ఈడీ ఇల్యూమినేషన్ ఉంటాయి. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ లాంగ్ ట్రావెల్ ఫ్రంట్ ఫోర్క్స్, మనోసాక్ ఉంటాయి. ఫ్రంట్‌లో 210ఎంఎం సస్పెన్షన్ ట్రావెల్ ఫోర్క్, రేర్‌లో 205 ఎంఎం బ్రేక్ ఉంటాయి. ఫ్రంట్ అండ్ రేర్‌లో డిస్క్ బ్రేక్ డ్యూటీస్ ఉంటాయి. ఆఫర్ మీద స్విచ్చబుల్ డ్యుయల్ చానెల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, 220ఎంఎం అండ్ అడ్జస్టబుల్ హ్యాండిల్ బార్ ఉంటుంది.

## భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.

# ఈవీ రేసులో సుజుకి ఎక్స్‌పోలో ఈ-యాక్సెస్ ఇవీ స్పెషిఫికేషన్స్





ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్స్ రేసులోకి ఎంటరైంది. తాజాగా ఈ-యాక్సెస్ స్కూటర్ ఆవిష్కరించింది. దాంతోపాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో తొలి రోజు న్యూ యాక్సెస్ 125 స్కూటర్, గిక్సర్ ఎస్ఎఫ్ 250 ఫ్లెక్స్ ఫ్యుయల్ మోటారు సైకిల్ ఆవిష్కరించింది. 3.07కిలోవాట్ల ఎల్ఐపీ బ్యాటరీతో వస్తున్న ఈ-యాక్సెస్ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 95 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటలకు 71 కి.మీ దూరం వెళుతుంది. పోర్టబుల్ చార్జర్ సాయంతో 6.42 గంటల్లో, ఫాస్ట్ చార్జర్‌తో 2.12 గంటల్లో చార్జింగ్ అవుతుంది. రెండు రైడింగ్ మోడ్స్, మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ స్కూటర్. దీని ధర రూ.1.20 లక్షల నుంచి రూ.1.40 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎకో, రైడ్ ఏ, రైడ్ బీ మోడ్స్‌లో లభిస్తుందీ స్కూటర్. సైడ్ స్టాండ్ ఇంటర్ లాక్ సిస్టమ్ టిప్ ఓవర్ డిటెక్షన్, కీ ప్యాబ్ బేస్డ్ రిమోట్ వెహికల్ లాకింగ్ / అన్ లాకింగ్, మల్టీ ఫంక్షన్ స్టార్టర్ స్విచ్, కలర్ టీఎఫ్‌టీ ఎల్‌సీడీ స్క్రీన్, సుజుకి రైడ్ కనెక్ట్ ఈ-యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ఉంటుంది. త్రీ డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లు %-% మెటాలిక్ మ్యాట్ బ్లాక్ నం.2/ మెటాలిక్ మ్యాట్ బోర్డియక్స్ రెడ్, పెరల్ గ్రేస్ వైట్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే, పెరల్ జేడ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఆవిష్కరించిన తర్వాత దీని ధరను ప్రకటిస్తామని సుజుకి మోటార్ ఇండియా తెలిపింది.

# స్పోర్టీ లుక్‌తో కియా ఈవీ6.. బుకింగ్స్ షురూ..ధరెంతంటే..?!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా శుక్రవారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 లో కియా తన న్యూ ఈవీ6 కారును ఆవిష్కరించింది. న్యూ ఈవీ6 కార్ల కోసం బుకింగ్స్ కూడా ప్రారంభం అయ్యాయి. ఈ కారు ధర రూ.60.97 లక్షల నుంచి రూ.65.95 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంటుందని తెలుస్తోంది. తొలిసారి 2022లో ఈవీ6 (%జుఎ%6) కారును కియా ఆవిష్కరించింది. తాజాగా రీ ఫ్రెష్డ్ వర్షన్ పలు మార్పులతో తీసుకొస్తున్నది. గతేడాది మే నెలలో అప్‌డేటెడ్ వర్షన్ కారు దక్షిణ కొరియాలో ఆవిష్కరించింది. న్యూ బ్యాటరీ ఆప్షన్‌తోపాటు ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, ఫీచర్లు జత చేశారు. దేశీయంగా కంప్లీట్‌లీ బిల్ట్ యూనిట్ (సీబీయూ)గా లభిస్తుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు అడాస్ 2.0, 27 అడ్వాన్స్ సేఫ్టీ, డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్లతో వస్తోంది. సిటీలో ప్రయాణానికి వీలుగా ఫ్రంట్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్ (ఎఫ్‌సీఏ), పెడెస్ట్రియన్, సైకిలిస్ట్, జంక్షన్ టర్నింగ్ సినారియోస్, న్యూ లేన్ చేంజ్ అసిస్ట్, ఏవాసింగ్ స్టీరింగ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఈవీ కొల్లిషన్ సేఫ్టీ, స్ట్రక్చరల్ రిజిడిటీ, ప్రయాణికుల రక్షణను మెరుగు పరుస్తాయి. స్పోర్టియర్ డిజైన్‌తో ఈవీ6 వస్తోంది. స్టార్ మ్యాప్ లైటింగ్ విత్ కనెక్టెడ్ డీఆర్ఎల్స్, జీటీ-లైన్ ఫ్రంట్ బంపర్, గ్లోసీ 19-అంగుళాల వీల్స్, స్టార్ మ్యాప్ ఎల్ఈడీ రేర్ ల్యాంప్స్ ఉంటాయి. డబుల్ డీ-కట్ స్టీరింగ్ వీల్‌తోపాటు ప్రీమియం క్యాబిన్ ఉంటుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు రీ డిజైన్డ్ ఫ్రంట్ గ్రిల్లె, రీఫ్రెష్డ్ లుక్ బంపర్ ఫీచర్లు, న్యూలీ 20-అంగుళాల స్టైల్డ్ బ్యాక్ అండ్ 19- సిల్వర్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. రేర్‌లో స్లీక్ ఫుల్ విడ్త్ ఎల్ఈడీ లైట్ బార్ ఉంటాయి. 84కిలోవాట్ల బ్యాటరీ వస్తున్న కియా ఈవీ6 కారు సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ పై చిలుకు దూరం ప్రయాణిస్తుంది.




ఈ ఇంజిన్ గరిష్టంగా 325 పీఎస్ పవర్, 605 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతుగా ఉంటుందీ కారు. 350కిలోవాట్ల డీసీ చార్జర్ సాయంతో కేవలం 18 నిమిషాల్లో 10-80శాతం చార్జింగ్ అవుతుంది.

**కియా ఈవీ9 ప్రదర్శన**

కియా ఇండియా తన ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు ఈవీ9 (%జుఎ%9) ని కూడా ప్రదర్శించింది. 99.8 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యం, సింగిల్ చార్జింగ్‌తో 561 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. కియా కనెక్ట్ 2.0, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్డేట్స్, ఫ్యూచరిస్టిక్ డిజిటల్ డిజైన్, 27 అడాస్ ఫీచర్లు, 10- ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ ఉంటాయి. వీటితోపాటు కియా సిరోస్, కియా ఇండియా ఈ %-% విజన్ కాన్సెప్ట్ ప్రదర్శించింది.

# జ్యువెల్లర్లూ వ్యాపారుల నుంచి డిమాండ్ ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు



దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది. అంతర్జాతీయంగా, కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 21.10 డాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది. యూఎస్ హౌసింగ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ డేటా రానున్న నేపథ్యంలో ఔన్స్ బంగారం ధర 2,750 డాలర్ల దిగువకు పడిపోయిందని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ కాయ్నాత్ చెయిన్‌వాలా తెలిపారు. ఎకనమిక్ డేటా బలహీన పడితే ఈ ఏడాది మూడు లేదా నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం ఉందని యూఎస్ ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ చెప్పారు. వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయన్నారు. మరోవైపు, కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో 1.47 శాతం తగ్గి ఔన్స్ వెండి ధర 31.26 డాలర్లకు చేరుకుంది.

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తికి షాక్ భారీగా తగ్గిన సంపద

వారానికి 70 గంటల పని దినాన్ని సిఫార్సు చేసిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి శుక్రవారం భారీ నష్టాన్ని చవిచూశారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ షేర్లలో దాదాపు 6% పతనమయ్యాయి. ఈ క్రమంలో ఇతర ఐటీ రంగ స్టాక్‌లు, సెన్సెక్స్, నిఫ్టీ వంటి కీలక సూచీలపై ప్రభావం చూపడమే కాకుండా, కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబ సభ్యుల సంపదపై కూడా ప్రభావం పడింది.

**ఈ కారణంగా..**

ఇదే సమయంలో బీఎస్ఈలో ఇన్ఫోసిస్ షేర్లు 5.89% తగ్గి రూ. 1,812.70 వద్ద ముగిశాయి. కంపెనీ బలమైన 3 ఫలితాలను నమోదు చేసిన తర్వాత ఈ తగ్గుదల కనిపించింది. ఇందులో 1.7% ఆదాయ వృద్ధి ఉంది. అయితే విశ్లేషకుల ప్రకారం ఈ వృద్ధి ప్రధానంగా పాస్-త్రూ ఆదాయం, ఇన్-ఆర్గానిక్ సహకారం నుంచి వచ్చిందని నమ్ముతున్నారు. అయితే ప్రధాన వ్యాపారంలో మాత్రం ఎటువంటి వృద్ధి కనిపించలేదు. ఇన్ఫోసిస్ తన ఉత్పత్తుల స్థాయిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, నూతన వ్యాపార ఒప్పందాలు లేకపోవడం, పెట్టుబడిదారులలో అనిశ్చితి కలిగించడం, భారీగా వృద్ధి అవకాశాలు లేకపోవడం వంటి విషయాలు ఇన్ఫోసిస్ పెట్టుబడులకు ప్రతికూలంగా మారాయి.

**ఎంత తగ్గిందంటే..**



సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి మూర్తి కంపెనీలో 0.40% వాటాను కలిగి ఉండగా, ఆయన భార్య సుధా మూర్తి 0.92% వాటాను కలిగి ఉన్నారు. ఆయన కుమారుడు రోహన్ మూర్తి, కుమార్తె, మాజీ బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునక్ భార్య అక్షత మూర్తి వరుసగా 1.62%, 1.04% వాటాను కలిగి ఉన్నారు. ఆయన మనవడు ఏకగ్రహ మూర్తి కూడా 0.04% వాటాను కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో మూర్తి కుటుంబం మొత్తం 4.02% వాటాను కలిగి ఉంది. దీని విలువ గురువారం దాదాపు రూ. 32,152 కోట్లు ఉండగా, శుక్రవారం షేర్లు పడిపోయిన తర్వాత ఇది రూ. 30,300 కోట్లకు పడిపోయింది. ఫలితంగా కుటుంబ సంపదకు రూ.1,850 కోట్లు తగ్గిపోయింది.

**క్షీణత ఎందుకు సంభవించింది?**

3లో పెద్ద ఒప్పందాలు లేకపోవడం, 26లో రెండంకెల వృద్ధి అవకాశాలపై అనిశ్చితి పెట్టుబడిదారుల ఆందోళనలను పెంచింది. ఈ నేపథ్యంలో 25 కి మెరుగైన ఆదాయ మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ, 4 లో కాలానుగుణ బలహీనత, మూడో పక్ష ఆదాయాలలో క్షీణత వచ్చింది. దీంతో ఇది ఖర్చు తగ్గించే ఒప్పందాలపై ప్రభావం చూపిందని ఇన్ఫోసిస్ యాజమాన్యం తెలిపింది. అయితే వారు ప్రస్తుతం, రిటైల్ రంగాలలో మెరుగుదల సంకేతాలను చూస్తున్నారు. ఇది భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పవచ్చు. ఈ రెండు రంగాలలో జాగ్రత్తగా పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. అలాగే విచక్షణా వ్యయంలో పెరుగుదల, బహుళ పరిమాణ రంగాలలో పెరుగుదల భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com